

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం 26-6-2024 పేజీలు 7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

గొప్ప మానవతావాది..
పరిపాలనా సంస్కర్త కలెక్టర్ మల్లికార్జున

-వీడ్కోలు సభలో ఆత్మీయతను కనబరిచిన జిల్లా అధికారులు
-జిల్లాతో, జిల్లా అధికారులతో నాది మరిచిపోలేని బంధం: డా.ఎ. మల్లికార్జున -మాలాంటి ఎందరికో ఆదర్శంగా నిలిచారు : జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: తన పరిపాలనా విధానాలతో, సేవా భావంతో జిల్లా ప్రజల అందరి మనసూ గెలుచుకున్న జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున గొప్ప మానవతావాది, పరిపాలనా సంస్కర్త అని జిల్లా అధికారులు పేర్కొన్నారు. ఆయన జిల్లాకు అందించిన సేవలు అమోఘం, అద్వితీయం అని ప్రశంసించారు. మృదు స్వభావి, సహన శీలి అని కితాబిచ్చారు. జిల్లా వైద్య రంగంలో, పరిపాలనా విధానంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ గా దాదాపు మూడు సంవత్సరాలు ఉత్తమ సేవలందించి బదిలీపై మిగతా 2లో

రైళ్ల రద్దు.. ఖాళీ లేని బస్సులు..!

-నిత్యం నరకయాతన పడుతున్న ప్రయాణీకులు
-ప్రయాణీకుల ఆందోళనతో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ
-రైళ్ల రద్దు ఆగష్టు వరకూ కొనసాగింపు

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రైల్వే ట్రాక్ ఆధునికీకరణ పనుల నిమిత్తం విజయవాడ-విశాఖపట్నం మధ్య నడిచే దాదాపు 24 రైళ్లను రైల్వే అధికారులు రద్దు చేయడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగింది. దీంతో విజయవాడ, విశాఖపట్నం రూట్లలో నడిచే షెడ్యూలు ఆర్టీసీ సర్వీసులకు ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు నానా పాట్లు పడుతూ బస్సుల కోసం కుస్తీ పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో కూడా సీట్లు కోసం కుస్తీలు పడుతున్నారు. విశాఖలోని ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వేల బస్సులు ద్వారకా బస్ కాంప్లెక్స్ నుంచి బయల్దేరుతుంటాయి. విశాఖ నుంచి ఉభయ గోదావరి, అమరావతి, వంటి ప్రాంతాలకు పెద్ద ఎత్తున ప్రయాణీకులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే గత ఏడాది మిగతా 2లో

హయగ్రీవా భూకేటాయింపులు రద్దు చేయండి

జిల్లా కలెక్టర్‌కు జనసేన నేత పీతల మూర్తి యాదవ్ వినతి

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: అనధాశ్రమం, వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో వందల కోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగడం, స్థలం చేతులు మారి పోలీసు స్టేషన్ కు ఎక్కిన కారణంగా భూకేటాయింపులు రద్దుచేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండు చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మయూర్ కు వినతి పత్రం అందజేశారు. విశాఖపట్నం జిల్లా ఎండాడ గ్రామం సర్వే నంబర్ 92/3 లో 12.50 ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని 2008 లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు నంబర్ 1447 ప్రకారం 2008 డిసెంబర్ ఆరవ తేదీన 10% శాతం స్థలంలో అనదాశ్రమం, వృద్ధాశ్రమం ఏర్పాటు,మిగతా 90 శాతంలో వయోవృద్ధులకు మాత్రమే గృహ నిర్మాణాలు చేసి విక్రయించే నిబంధనలతో హయగ్రీవ ఫార్మ్ అండ్ డెవలపర్స్ మిగతా 2లో

ఘనంగా ముగిసిన సీబీసీ యోగా చిత్రప్రదర్శన

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సిబిసి) నగరంలో యోగా విలేజ్ వద్ద నిర్వహిస్తున్న ఐదు రోజుల చిత్ర ప్రదర్శన మంగళవారం ఘనంగా ముగిసింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21 నుంచి ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రదర్శనలో యోగాసానాలు, యోగ ప్రక్రియలు, వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఎల్ సిడి తెర, వర్చువల్ రీయాలిటీ(విఆర్) వంటి అత్యాధునిక ప్రచార సాధనాలతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. విశాఖ సాగర తీరంలో ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన ఈ యోగా చిత్రప్రదర్శనను తిలకించడానికి బీచ్ సందర్శకులు ఆసక్తిచూపారు. ఈ ప్రదర్శనలో యోగా నిపుణులు యోగాపై శిక్షణిస్తుండడంతో సందర్శకులు, స్థానికులు యోగాసానాలపై మెలకువలు తెలుసుకున్నారు. ఈ చిత్ర ప్రదర్శనలో భాగంగా వివిధ కళాశాలలు, పాఠశాలల్లో యోగాపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రదర్శనలో భాగంగా నగరానికి చెందిన వివిధ కళాబ్రుందాలు మిగతా 2లో

కొనొద్దంటున్నారు సరే.. అమ్మే వాళ్లపై చర్యలేవి?

-ప్రారంభమైన నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మకాలు
-తూతూ మంత్రపు తనిఖీతో చేతులు దులుపుకుంటున్న వ్యవసాయ అధికారులు

నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: జిల్లాలో నకిలీ విత్తనాలు రైతులు కొనుగోలు చేయవద్దని జిల్లా అధికారులు రైతులకు భరోసానిచ్చే ప్రకటనలు చేస్తూ, రైతు భరోసా కేంద్రాల వద్ద విత్తనాలు అందజేస్తామని విజ్ఞప్తి చేస్తూ ఉన్నా, ఉన్న గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులపై ఆధారపడక తప్పని పరిస్థితి. దీనిని ఆసరాగా చేసుకుని వ్యాపారులు నాణ్యతలేని నకిలీ విత్తనాలను ఎరువులను రైతులకు అంటగడుతున్నారు. జిల్లాలో పలు ప్రాంతాలలో నకిలీ విత్తనాలు పురుగుమందులు అమ్మకం యదేచ్ఛగా జరుగుతూ బహిరంగ దోపిడీ రైతుల నుండి వ్యాపారులు చేస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. నాణ్యతలేని విత్తనాలను ఎరువులను పురుగుమందులను బహిరంగంగా అమ్ముతూ రైతులను మోసం చేస్తూ లాభార్జనే ప్రధాన ధ్యేయంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మే అమ్మకం దారులపై అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఎటువంటి దాడులు నిర్వహించకపోవడం, నాణ్యత లోపాలతో కూడిన విత్తన క్రిమిసంహారక మందుల వ్యాపారాలు ఇబ్బడి ముబ్బడిగా జరుగుతున్నాయి. నకిలీ విత్తన విక్రయదారులపై ఎందుకు దాడులు నిర్వహించడం లేదో? చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమిటో సామాన్యమైన రైతుకు అర్థం కాని పరిస్థితి. నకిలీ విత్తనాలు కొనొద్దు అని చెప్పే బదులు నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకుంటే నిరక్షరాష్యులైన రైతులు నష్టపోయే ప్రమాదం ఉండదు కదా! దీనిపై దృష్టి సారించని అధికారుల పనితీరుతో వ్యాపారులు ఇష్టారాజ్యముగా సొమ్ము చేసుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు దాడులు నిర్వహించే సమయంలో నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మకం దారులపై కఠిన చర్యలు తీసుకొని ఆ మిగతా 2లో

బ్లాక్ మార్కెట్లోకి.. అంగన్వాడి సరుకులు..?

-పాలు, కందిపప్పు, పంచదార విక్రయాలు -సూపర్వైజర్ల లోపం.. కార్యకర్తలకు వరం

పార్వతిపురం రూరల్, జూన్ 25, మేజర్‌న్యూస్: చిన్నారులతో పాటు గర్భిణీలకు పౌష్టికాహార లోపం లేకుండా చూడాల్సిన అంగన్వాడి వ్యవస్థ దారి తప్పుతుంది ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ల కొరత మూలంగా కేంద్రాల సందర్శనలు నామమాత్రంగా జరుగుతుండడంతో అంగన్వాడీ కార్యకర్తలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో గర్భిణీల కు అందాల్సిన అనేక పౌష్టికాహార ప్యాకెట్లతో పాటు గుడ్లు, పాలు, కందిపప్పు, నూనె వంటివి బహిరంగ మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో అయితే ఇదేచ్ఛగా కందిపప్పు, గుడ్లు ,పాలు ప్యాకెట్లను పలువురు కార్యకర్తలు అమ్ముకుంటున్నట్లు బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి అంగన్వాడి కేంద్రం నీకి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం మిగతా 2లో

దళిత యువతపై దాడి చేసిన వారు అరెస్ట్

కేసు విషయంలో వేగంగా స్పందించిన డీఎస్పీ సత్యనారాయణ

పరవాడ, జూన్ 25, మేజర్‌న్యూస్: దళిత యువతిపై దాడి చేసిన వారిని 24 గంటల లో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనిపై పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ మంగళవారం రాత్రి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .మండలంలో గల దేశపాత్రునిపాలెంలో ఉంటున్న యశోద అనే మహిళ రమేష్ అనే వ్యక్తిని ప్రేమించిందని పెళ్లి చేసుకునే విషయంలో గొడవలు జరుగుతుండగా సోమవారం సాయంత్రం రమేష్ అతని తండ్రి కంపర సత్యనారాయణలు దేశపాత్రుని వాని పాలెం రైల్వే బ్రిడ్జి వద్ద ఉండగా యశోద అటువైపుగా వెళుతుండగా రమేష్ తండ్రి సత్యనారాయణ రమేష్ సోదరి భారతి యశోద పై దాడి చేశారని తెలిపారు. సత్యనారాయణ కొడవలితో యశోద మెడ పైన చేతి పైన నరకడంతో బలమైన గాయాలు కావడంతో విశాఖలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. దీనిపై తమకు ఫిర్యాదు రావడంతో వెంటనే తమ సిబ్బంది దాడి చేసిన సత్యనారాయణ , అతని కుమార్తె భారతీ లను అదుపులోనికి తీసుకుని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు అత్యాయత్నం కేసుల నమోదు చేసి రిమాండ్ కు తరలించారని అన్నారు. యశోదకు మెరుగైన చికిత్స అందించే విధంగా తామ చర్యలు చేపడతామని అన్నారు. ఈ కేసు విషయంలో వెంటనే స్పందించిన డిఎస్పి సత్యనారాయణ ను పలువురు అభినందించారు.

జీవీఎంసీలో స్టాప్ డయేరియా

-ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు
-జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్టాప్ డయేరియా పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడమైనదని కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అతి సారవ్యాధి వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిటీ ఆపరేషన్ సెంటర్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఈ కంట్రోల్ రూమ్ 24 ఇంటూ 7 పనిచేస్తుందని, మురుగు నీరు నీటి సరఫరాలో కలుషితమైనా, కాలువలు, గెడ్డలు పొంగిపొరలినా, మలేరియా, డయేరియా, డెంగ్యూ వ్యాధులు సోకినా వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0891-2869109కు మిగతా 2లో

నెంబర్ వన్ నియోజవర్గంగా శ్రీకాకుళంను తీర్చిదిద్దుతా..

పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్యే గోండు

శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్: పెంచిన పెన్షన్ బకాయిలతో పాటు ఏడువేల రూపాయల పెన్షన్ పంపిణితో జులై ఒకటవ తేదీన పండగ వాతావరణం నెలకొనబోతోందని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా విశాఖ ఏ కాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా మిగతా 2లో

మాజీ ఎంపీ ఎంవీవీపై కేసు నమోదు

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఊహించని షాక్ తగిలింది. ఆయనపై పోలీసు కేసు నమోదైంది. ఈ నెల 22న విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీ లపై ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నమోదైనట్టు తెలుస్తోంది. హయగ్రీవ భూముల వ్యవహారంలో ఫిర్యాదులు ఆధారంగా విశాఖ మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నెం.: 227/2024 కింద 10 నాన్ బెయిలబుల్ సెక్షన్లు మోపినట్టు మిగతా 2లో

29న లోక్ అదాలత్

- కేసులను రాజమార్గంలో రాజీ చేసుకోవచ్చు
- జిల్లా న్యాయ సేవాధి కారి సంస్థ ప్రకటన

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: ఈ నెల 29న అన్ని కోర్టుల్లోనూ కేసులను రాజీ చేసుకోవచ్చునని జిల్లా న్యాయ సేవాధి కారి సంస్థ ప్రకటించింది. దీర్ఘ కాలంగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారంతా రాజీ ద్వారా కేసులను రాజమార్గంలో రాజీ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఆ రోజు జాతీయ లోక్ అదాలత్ కారణంగా కేసుల సత్వర పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని వెల్లడించారు. జిల్లాలోని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, ఆస్తి, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాల కేసులు, కార్మిక కేసులు, విడాకులకు సంబంధించినవి కాకుండా కుటుంబ వ్యవహారాల కేసులు, పారిశ్రామిక మిగతా 2లో

గొప్ప మానవతావాది.. పరిపాలనా సంస్కర్త కలెక్టర్ మల్లికార్జున

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళిపోతున్న జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జునకు స్థానిక దసపల్లా హెూటల్ లో మంగళవారం సాయంత్రం జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. మూడు సంవత్సరాల కాలంలో జిల్లా ప్రజలకు అందించిన అందించిన సేవలను, ఉత్తమ పరిపాలనా తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ డా. ఎ. మల్లికార్జునను, ఆయన సతీమణిని ఆత్మీయంగా సత్కరించుకున్నారు. జ్ఞాపికలు బహూకరించారు. ఆయనతో అధికారులకున్న అనుభవాలను పంచుకున్నారు.

మంచి మనసున్న కలెక్టర్...

కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, ఈపీడీసీల్ సీఎండీ పృథ్వీతేజ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ గా తనదైన శైలిని కనబరిచి ప్రజలకు ఉత్తమ సేవలందించారని కొనియాడారు. మంచి అధికారిగా.. మంచి మనసున్న వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. అటు అధికారులకు, ఇటు ప్రజలకు వైద్యపరమైన పరీక్షకు చేయించారని, జిల్లా వైద్య రంగంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాల్లో అనేక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. మూడేళ్ల కాలంలో జిల్లాకు, జిల్లా ప్రజలకు అందించిన ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉద్ఘాటించారు.

జిల్లాతో నాది మరిచిపోలేని అనుబంధం :- డా. ఎ. మల్లికార్జున

విశాఖపట్నం జిల్లాలో దాదాపు మూడు సంవత్సరాల పని చేశానని.. ఈ కాలంలో జిల్లాతో, జిల్లా ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ గా పని చేసి బదిలీపై వెళ్ళిపోతున్న డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు అనేక మందితో పని చేశానని ఎన్నో విషయాల్లో అనుభవాలను పంచుకున్నానని గుర్తు చేశారు. అందరి సహకారంతో ఎన్నో రకాల మంచి పనులు చేపట్టగలిగామని చెప్పారు. ఎంతోమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పరిపాలనాపరమైన ఎన్నో అంశాల్లో అధికారులు, సిబ్బంది సహకరించారని పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా ప్రశాంతతకు మారుపేరు అని, ఇక్కడి ప్రజలు కూడా సౌమ్యులని అన్నారు. ఇప్పటి వరకు చాలా చోట్ల పని చేశానని అన్నిటి కంటే విశాఖ జిల్లా ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. తన పరిపాలనా కాలంలో అన్ని విధాలుగా సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాలాంటి ఎందరికో ఆదర్శంగా నిలిచారు : జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె. మయూర్ అశోక్

ఒక వైపు సేవా దృక్పథం కనబరుస్తూ.. మరో వైపు పరిపాలనా దక్షత చూపుతూ అందరి మన్ననలు అందుకున్న కలెక్టర్ గా డా. ఎ. మల్లికార్జున నిలిచిపోతారని పేర్కొన్నారు. నాలుగు నెలల పాటు ఆయనతో పని చేశానని.. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుర్తు చేశారు. ఎలాంటి ఛాలెంజ్ ని అయినా సులభంగా ఎదుర్కోవటం అనేది ఆయన్ని చూసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా నిర్వహించి తనదైన ముద్రను చేసుకున్నారని గుర్తు చేశారు. మాలాంటి ఎందరికో ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. మంచి ఆలోచన, మంచి విజన్ ఉన్న ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రసంగాల అనంతరం వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అసోసియేషన్, ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు కలెక్టర్ మల్లికార్జున దంపతులను దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు.

బ్లాక్ మార్కెట్లోకి.. అంగన్వాడి సరుకులు..?

(మొదటి పేజీ తరువాయి)

ఆయా కార్యకర్తలు వండి పెట్టాలి. అలాగే కేంద్ర పరిధిలో ఉన్న గర్భిణీ లతోపాటు బాలింతలను గుర్తించి ప్రభుత్వం సూచించిన నెలల వరకు పౌష్టికాహారాన్ని అందజేయాలి. ఈ ప్రక్రియ అంతా పక్క దావ పట్టకుండా ప్రభుత్వం ప్రత్యేక యాప్లను రూపొందించి వాటిలో పూర్తి వివరాలు భద్రపరిచేట్లు చేసినప్పటికీ అంగన్వాడి కేంద్రాల నుంచి మాత్రం సరుకులు ఇదేచ్ఛగా బ్లాక్ మార్కెట్లోకి తరలిపోతున్నాయి. వాస్తవానికి గర్భిణీలకు బాలింతలకు సంబంధించి ప్రతినెల గుడ్లు, పాలు రాగిపిండి, బెల్లం చెక్కిలు పంపిణీ చేస్తారు. ఇందుకు సంబంధించి ఆయా గర్భిణీలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి. అయితే యాప్ లోని లోపం... లేక అంగన్వాడీ కార్యకర్తల మాయాజాలం తెలియదు గాని సరుకులు మాత్రం గర్భిణీలకు పూర్తిస్థాయిలో అందకుండా వ్యాపారస్తుల చెంతకు చేరుతున్నాయి. ఇదిలా ఉంటే సూపర్వైజర్ల పర్యవేక్షణలోపం కూడా దీనికి తోడు కావడంతో సరుకులని బ్లాక్ మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న చిల్లర బడ్డీల వద్ద ఇదేచ్ఛగా అంగన్వాడి గుడ్లతో పాటు కందిపప్పు తత్తర సామాగ్రి దర్శనమిస్తున్నాయి.

మున్సిపాలిటీలు అయితే ప్రభుత్వ ప్యాకెట్లను మార్చి బహిరంగంగా మార్కెట్లోకి తరలిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కొన్ని సెక్టర్లు ఇప్పటికే అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. మైదాన ప్రాంతం తో పాటు గిరిజన ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో సక్రమంగా పనిచేయడం లేదని ,ఏ రోజు కేంద్రం తెరుస్తారు ...?ఈరోజు తలుపులు మూసి ఇస్తారు తెలియక చిన్నారులు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణీల పరిస్థితి అయితే కొన్ని నెలలపాటు సరుకులు ప్రభుత్వం సరఫరా చేయలేదని నమ్మించి మరికొన్ని నెలకి అయితే సరుకులు రాలేదని చేతులెత్తేసిన కార్యకర్తలు లేకపోలేదు. యాప్ లో మాత్రం సరుకులు పంపిణీ చేసినట్లు ఫోటోలతో పాటు అన్ని వివరాలు భద్రపరిచి లబ్ధిదారులకు మాత్రం నోట్లో మన్ను కొడుతున్నారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి సరుకులు బ్లాక్ మార్కెట్లోకి అంగన్వాడి సరుకులు తరలిపోకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

జీవీఎంసీలో స్టాప్ డయేరియా

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఫోన్ చేయవచ్చని తెలిపారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యక్రమం జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రెండు నెలలు పాటు కొనసాగుతుందని తెలిపారు. వార్డు సచివాలయాల పరిధిలో సచివాలయ ఏఎన్ఎం లతో ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అతిసార వ్యాధిపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రత్యేక పరిశుభ్రత పై అవగాహన, వ్యర్థాల సేకరణ, ప్రజా మరియు సామాజిక మరుగుదొడ్లు ప్రతిరోజు శుభ్రపరచడం, ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు చేపట్టడం, సురక్షిత త్రాగునీరు సరఫరా, గెడ్డలు, కాలువలలో పూడికలు తొలగింపు, ఇంటింటికి అతిసార వ్యాధి, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగడం, పరిశుభ్రత కలిగి ఉండాలని, మొదలైన జాగ్రత్తలు తీసుకొవాలని తెలిపారు. ప్రతిరోజు డయేరియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులపై నివేదిక సమర్పించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అతిసారవ్యాధి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని, అతిసార వ్యాధి వ్యాప్తి పై ప్రజల అవగాహన కొరకు హెూర్డింగులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవిడి ఫణి రామ్ ను ఆదేశించారు. నగరం లో గల ప్రజా మరియు సామాజిక మరుగు దొడ్లలో మౌళిక సదుపాయాలపై తనిఖీలు నిర్వహించాలని ప్రధాన వైద్యాధికారికి కమీషనరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవి, బయాలజిస్ట్ సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల రద్దు.. ఖాళీ లేని బస్సులు..!

(మొదటి పేజీ తరువాయి)

కాలంగా రైళ్లను తరచుగా రద్దు చేస్తున్నారు. రాజమండ్రి- తాడేపల్లి గూడెం మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనులు చేపట్టడంతో కొంత కాలం...ఆ తర్వాత మూడో లైన్ పేరిట మరి కొన్ని రోజులు రైళ్లను రద్దు చేసేశారు. ఇప్పుడు ప్రతీ మూడు మాసాలకోసారి రైళ్ల రద్దును పొడిగిస్తూ కాలక్షేపం చేస్తుండడం ప్రయాణీకుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. నిత్యం రద్దీగా ప్రయాణించే జన్మభూమి ఎక్స్ప్రెస్‌ను కూడా ఆ 24 రైళ్లతో రద్దు చేసి ఆ తర్వాత ప్రయాణీకుల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకతకు దిగొచ్చిన దక్షిణ మధ్య రైల్వే ఆ వెంటనే జన్మభూమి ఎక్స్ప్రెస్‌ను పునరుద్దరించింది. అమరావతి విశాఖ మధ్య ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర పనుల నిమిత్తం నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. గతంలో వీరంతా రైళ్లలో ప్రయాణించేవారు. అయితే ప్రస్తుతం రైళ్ల రద్దుతో బస్‌లకు డిమాండ్ పెరగనుంది. ఇదే డిమాండ్ విజయవాడ-విశాఖపట్నం మధ్య నడిచే రైళ్లకు కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో ఈ రెండు ప్రధాన నగరాల మధ్య డైలీ నడిచే రత్నాచల్, జన్మభూమి వంటి కొన్ని ప్రధాన రైళ్లను దాదాపు నెలన్నరపాటు రద్దు చేయడం ఆర్టీసీకి వరంగా పరిణమించనుంది. రాజమహేంద్రవరం డిపో నుంచి ప్రతిరోజూ మొత్తం 14 సూపర్‌డీలక్స్ సర్వీసులు షెడ్యూలు సర్వీసులుగా విజయవాడ వెళ్లి వస్తుంటాయి. కొవ్వూరు డిపో నుంచి ఒకటి నడుపుతున్నారు. ప్రతిరోజూ హైదరాబాద్‌కు వయా విజయవాడ మరో నాలుగు బస్సులు వెళుతుంటాయి. మరోపక్క విశాఖపట్నం, ఇచ్ఛాపురం రూటులో డైలీ 17 సర్వీసులు నడుపుతున్నారు.

రైళ్లు రద్దు కావడంతో చాలా మంది ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆశ్రయించక తప్పనిసరి పరిస్థితి నెలకొంది. దాదాపుగా ప్రైవేట్ ట్రావెల్స్ అన్నీ సాయంత్రం, రాత్రి మాత్రమే నడుస్తాయి. పగటిపూట విజయవాడ,విశాఖపట్నం వెళ్లాలంటే ఆర్టీసీ సర్వీసులే ప్రధాన ఆధారం. ఈ నేపథ్యంలో జిల్లా ఆర్టీసీ అధికారులు ఈ అవకాశాన్ని ఎంతమేర సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకుంటారనేది చూడాలి.

29న లోక్ అదాలత్

(మొదటి పేజీ తరువాయి)

వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, ల్యాండ్ ఎక్విజిషన్ కేసులు రాజీ చేసుకునే వీలుందని వెల్లడించారు. భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు, చోడవరం, మాడుగుల, అరుకు, చింతపల్లి లోని మండల న్యాయ సేవా సంఘాల ద్వారా కేసులు రాజీ చేసుకోవచ్చని విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ స్పష్టం చేసింది.

క్రికెటర్ నితీశ్‌కుమార్‌రెడ్డికి వైయస్.జగన్మోహన్‌రెడ్డి అభినందనలు

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: విశాఖపట్నంకు చెందిన ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డికి జింబాబ్వే పర్యటనకు వెళ్తున్న భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడంపై అభినందనలు తెలియజేశారు. కెరీర్లో మరింత ఎదగాలంటూ కోరుకుంటున్నానని వైయస్ జగన్ అన్నారు. విశాఖపట్నానికి చెందిన నితీశ్‌కుమార్ రెడ్డి ఆంధ్రా జట్టు తరఫున ఆడుతున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్లో హైదరాబాద్ జట్టు తరఫున ఆడి మంచి ప్రతిభచూపారు.

నెంబర్ వన్ నియోజవర్గంగా శ్రీకాకుళంను తీర్చిదిద్దుతా..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో తనకు ఘన విజయాన్ని అందించిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ మాటకు కట్టుబడి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించానని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చర్యలు చేపట్టమని, వంశదరా కుడి ప్రధాన కాలువను పరిశీలించి అడ్డంకులు గుర్తించడం జరిగిందన్నారు. వాటిని తక్షణమే బాగుచేయాలని, లేకుంటే ఏడురోడ్ల కూడలిలో అమరణ నిరాహార దీక్ష చేస్తానని ఇరిగేషన్ అధికారులకు హెచ్చరించడంతో పనులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల కంటే అదనంగా 350 క్వింటాళ్ల వరి విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.అదేవిధంగా ఆమదాలవలస ప్రధాన రహదారి మరమ్మతు పనులు చురుకుగా జరుగుతున్నాయని అయన తెలిపారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఎన్నికల గురించి మున్సిపల్ శాఖమంత్రి నారాయణతో మాట్లాడడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన స్టేడియం నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నిలిచిపోయిన టెండర్ పనులను పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. విలీన పంచాయితీల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని, కలెక్టర్ తో సమావేశమై చర్యలు తీదుకోవడం జరుగుతుందని చెప్పారు. తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సంరక్షకుడిలా ఉంటానని, ఎప్పుడు పిలిచినా తక్షణమే స్పందిస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ సమస్యలను గుర్తించడం జరిగిందని, ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరిస్తానని హామీ నిచ్చారు. బుధవారం నుంచి శాఖలా వారీగా సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలపడానికి ప్రజలు, పార్టీ నాయకులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

హయిగ్రీవా భూకేటాయింపులు రద్దు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థకు 12.50 ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సకాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంలో హయగ్రీవ సంస్థ విఫలం కావడంతో రెవిన్యూ అధికారులు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని 2018లో వెనక్కు తీసుకున్నారని,దీనిపై హయగ్రీవ వారు కోర్టులో సవాల్ చేయగా మూడేళ్లలో ప్రభుత్వం కేటాయించిన ప్రతిపాదిత ప్రాజెక్టు అనగా 10శాతం లో అనాధ, వృద్ధాశ్రమాన్ని మూడేళ్ల నిర్మాణం చేసి 90శాతంలో వయోవృద్ధులకు గృహ నిర్మాణ ప్రాజెక్టును పూర్తి చేసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు.

నిర్ణీత సమయం క్లాజ్ ను విస్మరించారు..!

నిర్ణీత సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేయకపోగా,ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను విస్మరించి 26 మంది ప్రయివేట్ వ్యక్తులకు 32000 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసియున్నారు. స్థల కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని,ఈ రిజిస్ట్రేషన్లను రిజిస్ట్రేషన్ శాఖ గుర్తించి రద్దు చేసిందని గుర్తుచేశారు.భూమి క్రమబద్ధీకరణ, రహదారులు, డ్రైనేజీలు వంటి మౌళిక సదుపాయాలు కల్పించకుండానే వెయ్యి, రెండువేలు గజాలను ప్లాట్స్ రూపంలో విక్రయించిరని, మొన్నటి వరకూ కలెక్టర్ గా పనిచేసిన మల్లిఖార్జున సహకారంతో విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ,జి.వి లు నిబంధనలకు విరుద్ధంగా ఈ భూమి ఆధారంగా 500 కోట్ల వ్యాపారం చేశారని పేర్కొన్నారు.

అనాధల పేరిట కేటాయింపు... చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారం...!

హయగ్రీవ సంస్థ వారు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఏ ఉద్దేశంతో కేటాయించారో దానిని విస్మరించి రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కొరకు ఉపయోగించారని తెలిపారు. దీనిపైన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మొదట్లో విశాఖపట్నం జిల్లా ఎండాడ గ్రామం సర్వే నంబర్ 92/3 లో 12.50 ఎకరాల భూమిని వెనకకు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనకు లేఖ (ఆర్ సీ నెంబర్. 3037/2006. అండ్ తేదీ 30-01-2022) రాశారని గుర్తుచేశారు.

హైకోర్టులో కేసు పెండింగ్ ...

ఆ తర్వాత ఇదే అంశం పైన తాను ఆంధ్రప్రదేశ్ హై కోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం (డబ్ల్యూపీ నెంబర్ : 160 ఆఫ్ 2022 తేదీన 12-10-2022) దాఖలు చేశారని గుర్తుచేశారు. ఈ ప్రజా ప్రయోజన వాజ్యం కోర్టు లో విచారణ జరుగుచున్న సమయంలోనే ఈ గృహ నిర్మాణా ప్రాజెక్ట్ కు స్థానిక మహావిశాఖనగరపాలకసం నుండి నిబంధనలు విరుద్ధంగా అనుమతులుఇచ్చారని, వైసీపీ నేత, విశాఖ మాజీ ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణ, మరో నేత జి. వెంకటేశ్వర రావు,గద్దే బ్రహ్మాజీ అనే ముగ్గురు వ్యక్తులు 2008లో భూకేటాయింపులు చేసుకొన్న హయగ్రీవ జగదీశ్వరుడుతో భవన నిర్మాణాల ఒప్పదం చేసుకుందామని ఖాళీ తెల్ల కాగితతాల మీద సంతకాలు తీసుకోని మోసం చేసారని ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.

పేదలకు, ధ్దులకు గజం భూమి కూడా ఇవ్వలేదు

ప్రభుత్వం నుంచి పేదలకు, ప్రుద్ధులకు సేవలందిస్తామంటూ కారు చౌకగా భూమి తీసుకొని ప్రాజెక్టు పూర్తి చేయకుండా అక్రమ వ్యాపార లావాదేవీలు జరిపడం ద్వారా హయగ్రీవ ఫార్మ్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రాజెక్టు ఆశయాలను తీర్చడంలో విఫలమైనందున ప్రభుత్వ నిబంధనలు, షరతుల ప్రకారం భూ కేటాయింపులను రద్దు చేయాలని కోరారు.అనాధ, వృద్ధ ఆశ్రమాలు, వయోవృద్ధుల గృహ నిర్మాణాల ప్రాజెక్టును పక్కదోవ పట్టించి సుమారుగా రూ.500 కోట్ల విలువైన భూముల్లో అక్రమ ఆర్థిక భూ లావాదేవీలు జరపడం తదుపరి అంశాలు పరిగణనలోకి తీసుకుని హయగ్రీవ సంస్థ కు కేటాయించిన ఎండాడ సర్వే నెంబర్ 92/ 3 లోని 12.50 ఎకరాల భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గత 2022 డిసెంబర్ 27 వ తేదీన ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కార్యలయంలో లిఖితపూర్వకంగా స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగిందని ,ఫిర్యాదు పై చర్యలు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణ పనులకు అవకాశం కల్పించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేవారు. పనులను ఆపి స్థలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని మూర్తి యాదవ్ కోరారు.

కొనొద్దంటున్నారు సరే..
అమ్మే వాళ్లపై చర్యలేవి?

(మొదటి పేజీ తరువాయి)

షాపులను సీజ్ చేస్తే నకిలీ సరుకుతో మోసపోతున్న రైతుల సంఖ్య తగ్గి ఉండేది. నామమాత్రపు తనిఖీలతో అనుకూల ప్రకటనలతో వ్యవసాయ అధికారుల తీరుతో అధిక శాతం రైతులు నష్టపోతున్నారు. రానున్న ఖరీఫ్ సీజన్ లో రైతులకు విత్తనాలు అమ్మేందుకు పెద్ద పెద్ద లారీలతో విత్తనాలను ఎరువులను అమ్మకందారులు నిల్వ స్థలాలకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా పైడిమాంబ జాతర

దర్శించుకున్న మేయర్ దంపతులు

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 13వ వార్డు దీనదయాల్‌పురంలో వేంచేసి ఉన్న పైడిమాంబ జాతర మూడ్రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. గత 18న చాటింపు వేయగా, 23న తొలేళ్ల పండగ నిర్వహించినట్టు ఆలయ కమిటీ పేర్కొంది. 24న పూజలు నిర్వహించగా, 25న పండగ ఊరేగింపు చేపట్టారు. మంగళవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చే నెల 2న మారు వారం పండగ ఉంటుందని, అదే రోజు మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు బొంతా నాగరాజేంద్రప్రసాద్ శర్మ తెలిపారు.

మాజీ ఎంపీ ఎంవీవీపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. దీంతో విశాఖ మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ వెంటనే హై కోర్టులో స్వాష్ పిటీషన్ వేసినట్టు సమాచారం.

ఘనంగా పైడిమాంబ జాతర

దర్శించుకున్న మేయర్ దంపతులు

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 13వ వార్డు దీనదయాల్‌పురంలో వేంచేసి ఉన్న పైడిమాంబ జాతర మూడ్రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. గత 18న చాటింపు వేయగా, 23న తొలేళ్ల పండగ నిర్వహించినట్టు ఆలయ కమిటీ పేర్కొంది. 24న పూజలు నిర్వహించగా, 25న పండగ ఊరేగింపు చేపట్టారు. మంగళవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చే నెల 2న మారు వారం పండగ ఉంటుందని, అదే రోజు మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు బొంతా నాగరాజేంద్రప్రసాద్ శర్మ తెలిపారు.

అంగరంగ వైభవంగా పైడిమాంబ పండుగ

ఆరిలోవ, జూన్ 25, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 13వ వార్డు, రామకృష్ణాపురంలో వెలసిన పైడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి మేళ తాళములతో వేదమంత్రాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు మరపాక కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టు కున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ అధ్యక్షులు వంక ర బాబురావు, గ్రామ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఘనంగా ముగిసిన సీబీసీ యోగా చిత్రప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

ప్రదర్శనలిచ్చాయి. వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు చిత్రప్రదర్శనను తిలకించడంతో పాటు యోగాలో పాల్గొని మొలకువలు తెలుసుకున్నారు. ఈ చిత్రప్రదర్శనను సిబిసి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేంద్రచౌదరీ పర్యవేక్షించగా, సిబిసి విజయవాడ డైరెక్టర్ పి.రత్నాకర్ సంచాలకులుగా ఉన్నారు. స్థానికంగా ఈ చిత్రప్రదర్శనను సిబిసి విశాఖపట్నం సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్, గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి రమేష్ చంద్ర, శ్రీకాకుళం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి తారకప్రసాద్ సహకారం అందించారు. ఈ చిత్ర పదర్శన విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా యంత్రాంగం, జివిఎంసి అధికారులు, ఆంధ్రాయూనివర్సిటీ విసి, రిజిస్ట్రార్, ఎయు యోగా విభాగం అధిపతి రమేష్ బాబు, స్థానిక పోలీసులకు సిబిసి అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

అన్నా(ర్తుల)క్యాంటీన్ 433

శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్: అన్నార్తులు, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా గొండు శంకర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్నా క్యాంటీన్ 433రోజులను పూర్తి చేసుకుని 500రోజులకు చేరువయ్యింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైకాపా ప్రభుత్వం మూసివేయడంతో, చంద

ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ..

నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని పెద్ద పేట శ్రీ శక్తి ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని స్వామివారి ఆభరణాలు ఇతర వస్తువులు సుమారు కేజీన్నర బరువు కలిగిన వెండి, పదివేల రూపాయలు నగదు అపహరణ గురైనట్టు ఆలయ అర్చకులు శివ శంకర్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.క్లూస్ టీం చేరుకొని ఆలయ పరిసర ప్రాంతాలను, సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. చోరీకి దొంగలు ఉపయోగించిన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

జ్వరాలు అదుపులో ఉండేలా చర్యలు

పార్వతీపురం, జూన్ 25, మేజర్‌న్యూస్: సీజనల్ జ్వరాలను అదుపులో ఉండేలా చర్యలు చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ కె. విజయ పార్వతి అన్నారు.ఈమేరకు కురుపాం, గుమ్మలక్ష్మీ పురం సామాజిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు తో కలసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ లతో మాట్లాడి ప్రతిరోజూ జ్వర లక్షణాలతో ఎంతమంది వస్తున్నారు,ఏ విధమైన జ్వారాలుగా గుర్తించడం జరిగింది,వారికి అందజేస్తున్న చికిత్స,ఏ ప్రాంతాల నుండి ఎక్కువగా వస్తున్నారు మొదలగు వివరాలపై ఆరాతీశారు. ల్యాబ్ లను తనిఖీ చేసి జ్వర నిర్ధారణ పరీక్షలు చేస్తున్న తీరును అడిగి, అక్కడ ఉన్న రక్త పూతల స్లైడ్ లను పరిశీలించారు. మలేరియా జ్వర నిర్ధారణ విషయంలో జాప్యం లేకుండా సకాలంలో పరీక్షలు జరపాలని ఆదేశించారు. ప్రసూతి గది, రక్తనిధి కేంద్రం, వార్డులను తనిఖీ చేసి ప్రతినెలా జరుగుతున్న ప్రసవాల వివరాలను తెలుసుకున్నారు. జ్వరాలు, డయేరియా తదితర సీజనల్ వ్యాధులతో వచ్చే రోగులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మొండెంఖల్లు పిహెచ్సి ని తనిఖీ చేసి ల్యాబ్,ప్రసూతి గది తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ డాక్టర్ టి. జగన్మోహనరావు,ఆసుపత్రి సూపరింటెండెంట్స్ డా శోభారాణి, డా త్రివేణి, వైద్యాధికారి డా హర్ష ,ఏఎమ్ఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను సత్కరించిన మంత్రి కొండపల్లి



విజయనగరం బ్యూరో, జూన్ 25, మేజర్‌న్యూస్: బదిలీ పై వెళ్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దుశ్శాలువతో సత్కరించారు. ఆమెకు పూలగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. జిల్లాలో సమర్ధవంతమైన సేవలు అందించారని కొనియాడారు. మంగళవారం ఉదయం కలెక్టర్ చాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది.

విద్యార్థులకు యూనిఫాం
పాఠ్యపుస్తకములు అందజేత

శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్: గార మండలం కొత్తూరు సైరిగాం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకంలో అందజేసిన తెలుగు యువత కార్యదర్శి చెన్న రమణమూర్తి, కొత్తూరు సైరిగాం తెలుగుదేశం నాయకులు, ఎస్సీ సెల్ టిడిపి అధ్యక్షులు ఇప్పాకుల రాజు. విద్యార్థులు ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలతో విద్యలో రాణించాలని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత కలిగిన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని విద్యార్థులందరికి ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన జరుగుతుందని దానిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రమణ మూర్తి పాల్గొన్నారు. గార మండలం కేంద్రంలో శాసనసభ్యులు గొండు శంకర్ రైతులకు విత్తనాలను విత్తనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కొత్తూరు సైరిగాం తెలుగుదేశం నేతలు రమణమూర్తి, ఇప్పాకుల రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బోనెల రాకకు స్వాగత ఏర్పాట్లు

పార్వతీపురం, జూన్ 25, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యేగా బోనెల విజయ్ చంద్ర ప్రమాణ స్వీకారం తర్వాత నియోజకవర్గానికి వస్తున్న సందర్భంలో కూటమి పార్టీ తరపున నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. బుధవారం ఉదయం నియోజకవర్గం సీతానగరం మండలం లచ్చయ్యపేట జంక్షన్ వద్ద నుండి ప్రారంభమయ్యే ర్యాలీ విజయవంతానికి పార్టీ శ్రేణులు సిద్ధ పడుతున్నారు. కార్యక్రమంలో భాగంగా నర్సిపురంలో ఎన్టీఆర్ విగ్రహ వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించి అక్కడనుండి బహిరంగర్యాలీ పార్వతిపురం పట్టణానికి వరకు చేపట్టనున్నారు.ఇప్పటికే ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పట్టణంలో విస్తృతంగా తిరిగి భూకబ్జాలు తోపాటు ఏరియా ఆసుపత్రులలో పర్యటన చేసి ప్రజల మన్నన లు పొంది శభాష్ అనిపించుకోవడం జరిగింది.ఆయన రాక కోసం నియోజకవర్గ ప్రజలు అభిమానులు కార్యకర్తలు నాయకులు సిద్ధపడుతుండడం.

చేయూత డబ్బులు పడని మహిళలకు వెంటనే జమ చేయండి

ఎండిఓకి వినతి పత్రం ఎపి మహిళా సంఘం, సిఐటియు

బొబ్బిలి, జూన్ 25, మేజర్‌న్యూస్: 4 విడత చేయూత డబ్బులు ఎన్నికల ముందు హడావిడిగా వైసిపి ప్రభుత్వం బటన్ నొక్కింది. ఎన్నికల కోడ్ రావడంతో కొందరికి పడి కొందరికి పడక మహిళలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారం సందర్భంగా సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అందులో భాగంగా చేయూత డబ్బులు వెంటనే రానివారికి వాళ్ళ ఖాతాలో జమ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి శంకరరావు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎంపిడిఓ రవికుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామంలో ఉపాధి హామీ పని వంద రోజులు ప్రభుత్వం ప్రకటించిన వేతనం ఇవ్వాలి కానీ ఆ గ్రామంలో 100 రోజులు పని ఇవ్వకుండా ఆపేశారు. ప్రభుత్వం ప్రకటించిన వేతనం కూడా అందడం లేదు. తక్షణమే ఏపీఓ కలగజేసుకొని అక్కడ 100 రోజులు పని ప్రభుత్వం ప్రకటించిన వేతనం ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రేపు పరిష్కారం చేస్తానాని హామీ ఇచ్చారు. అలా కానీ ఎడల ఎల్లుండి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగరాయపురం కార్యదర్శి ఉడముల ప్రసాదు మహిళలు పాల్గొన్నారు.

జీవో నెం.3 పున్నరుద్ధరణకు విద్య శాఖ మంత్రి లోకేష్ బాబు
హామీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి

పాడేరు, జూన్ 25, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను మాజీ గిరిజన శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలిసి వివరిస్తూ గిరిజన ప్రాంతంలో జిఓ నెంబర్.3 పున్నరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1986 సంవత్సరం నుండి 275 జిఓ ద్వారా ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులు గిరిజన డిఎస్సి మరియు గిరిజన మహిళా అంట్రైనెడ్ డీఎస్సి ద్వారా 100% శాతం ఉపాధ్యాయ పోస్టులు, నాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1999 సంవత్సరం వరకు భర్తీ చేశారాని ,2000 లో నాటి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవో నెంబర్.3 ఇచ్చి 100% శాతం ఉపాధ్యాయ పోస్టులు ఇస్తూ గిరిజన ఉపాధ్యాయులకు 100% శాతం ప్రమోషన్లు ఇచ్చే విధంగా చంద్రబాబు ప్రభుత్వం కృషి చేశారని ,గత వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్.3 రద్దు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని , జిఓ నెంబర్.3 పున్నరుద్ధరణ చేసి ఆదివాసుసి ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులకు పోస్టులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కొరగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నీ కోరగా అన్ని విషయాలు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి న్యాయం చేద్దామని హామీ ఇచ్చారని మాజీ కిడారి శ్రావణ్ కుమార్ విలేఖర్లకు తెలిపారు.

117 జీవో వెంటనే రద్దు చేయాలి: ఏపిటిఎఫ్

ముమ్మరంగా ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నరసన్నపేట మండల ప్రధాన కార్యదర్శి బి. కేశవరావు , గౌరవ అధ్యక్షులు ఎం. లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్కూరు వెంకటేశ్వర్లు మండలములోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహాసభల ఆవశ్యకత వివరించి,ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకుని మండల, జిల్లా ,రాష్ట్ర స్థాయిలో ఉన్న సమస్యలనుపరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ కృషి చేస్తుందని సంఘ పటిష్టతకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తామరపల్లి, యారపాడు ,వి ఎన్ పురం, నడగాము చెన్నాపురం, బాడా ం, దేశవాని పేట , బొరిగివలస , పాఠశాలలనునిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 117 వలన ప్రాథమిక విద్య నిర్వీర్యం అయిపోయినదని దానిని వెంటనే రద్దుచేసి ప్రాథమిక తరగతులలో మూడు ,నాలుగు, ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాలలో ఉంచా లని, బోధ నేతర పనులను అప్పగించకూడదని ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అమ్మకు వందనం కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలోనే అమలు చేయాలని తెలుగు ఇంగ్లీష్ మాధ్యమాలు నిర్వహించేటట్టు కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

-స్వాగతం పలికిన అధికారులు
-జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా : కలెక్టర్

విజయనగరం బ్యూరో, జూన్ 25, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ గా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ చేరుకున్న ఆయనకు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లో ప్రవేశించి, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపిస్తానని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళతామని అన్నారు. గతంలో తాను జిల్లాలో వివిధ హోదాల్లో పని చేసానని, జిల్లా పరిస్థితులపై కొంతవరకు అవగాహన ఉందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అంబేద్కర్ కు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్వో ఎస్.డి.అనిత, వివిధ శాఖల అధికారులు, అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. నేడు సీజనల్ వ్యాధులపై కలెక్టర్ సమీక్ష సీజనల్ వ్యాధుల వ్యాప్తి పై, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ సమీక్షా సమావేశం జరుగుతుంది. వైద్యారోగ్య శాఖ, పంచాయితీ, త్రాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

నేడు ఉదయం 9 నుండి 5 గంటల వరకు పవర్ కట్

నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్: నరసన్నపేట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని పప్పుల వీధి, మార్కెట్ పరిసర ప్రాంతాలు జోగిపేట, మఠం వీధి, బైరాగి వీధి పరిసర ప్రాంతాలలో నేడు (బుధవారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏ.ఈ కోటేశ్వరరావు తెలియజేశారు. విరిగిన పాడైపోయిన విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు చేపడుతున్నట్లు వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందువల్ల విద్యుత్ సరఫరా నిలుపుదల చేయ బడుతుందని వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

రక్త దాతలకు వందనం..

- అల్లు అర్జున్ ఆర్మీ అండమాన్ గోవింద్. రవి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- అభినందించిన లైన్ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్ష్యులు పొన్నాడ.రవి కుమార్

శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్: రక్త దాతలకు వందనాలని, ప్రాణ దాతలుగా రక్త దాతలు నిలవటం హర్షనీయం. తలసేమియా పిల్లల కోసం తలపెట్టిన మెగా రక్త దాన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లైన్ క్లబ్ సెంట్రల్ అధ్యక్ష్యులు పొన్నాడ.రవి కుమార్ మంగళవారం అన్నారు. నగరానికి చెందిన అల్లు అర్జున్ ఆర్మీ అండమాన్ టీం గోవింద్.రవి ఆధ్వర్యంలో స్థానిక లైన్స్ బ్లడ్ బ్యాంకు ప్రాంగణంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకోసం, తలసేమియా పిల్లల కోసం తలపెట్టిన ఈ మహోత్తర రక్త దాన శిబిరంలో అల్లు అర్జున్ ఆర్మీ అండమాన్ టీం బాగమవ్వటం ఆనందదాయకమన్నారు. గోవింద్ రవి ఇప్పటివరకు చాలా కార్యక్రమాలు చేశారని, ముఖ్యంగా రక్త దాన శిబిరాలు నిర్వహిస్తూరని, ఇప్పటివరకు సుమారు 1400 యూనిట్లు రక్తం అందజేశారని, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. గోవింద్ రవి మాట్లాడుతూ అండమాన్ లో పోలీస్ గా విధులు నిర్వర్తిస్తున్న కొండా. సంబు మూర్తిని స్ఫూర్తిగా తీసుకొని ఈ కార్యక్రమాలను మా మిత్ర బృందం, అల్లు అర్జున్ ఆర్మీ అండమాన్ టీం సభ్యులద్వారా చేస్తున్నామని తెలిపారు. బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం.సునీల్ మాట్లాడుతూ నగరంలో రక్త కొరత ఎక్కువగా ఉందని, దాతలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారుల ప్రాణాలు కాపాడటంలో బాగమవ్వాలన్నారు. అనంతరం రక్త దాతలను మెమెంటో, ప్రశంసా పత్రాలతోపాటు, దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కొంతం.సునీల్, కే.వి.వి.ఎస్ నాయుడు, పొడుగు.చరణ్, ఉర్లం.శివతేజ , బ్లడ్ బ్యాంకు సిబ్బంది, రక్త దాతలు రవి, శశి, శ్రీను, గిరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లిని కలిసిన స్వామి వివేకానంద సంస్థ ప్రతినిధులు

విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను 39 వ వార్డులో గల శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో మంగళవారం ఉదయం సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, మహిళా సంఘం సభ్యురాలు శారద శాలువా కప్పి సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. సభ్యులు కాసేపు వాసుపల్లి గణేష్ కుమార్ తో పలు అంశాల పట్ల మాట్లాడుకున్నారు.

రోడ్ల పైకి మురుగు నీరు
రాకుండా ఉండేందుకు చర్యలు

బొబ్బిలి, జూన్ 25, మేజర్‌న్యూస్: వర్షానికి కాలువ నుండి మురుగు నీరు రోడ్ల పై రాకుండా చూడాలని సిబ్బంది ని కోరారు. ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, ర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మెస్త్రీలు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో వంతరాం రోడ్డు సచివాలయ పరిధిలో గల చీపురుపల్లి వీధి, వెలమవారి వీధి మరియు గాంధీ బొమ్మ ఏరియలలో మంగళవారం పర్యటించారు. ఈ మేరకు వెలమవారి వీధి ప్రైవేట్ సైట్ లో ఉన్న కల్వర్టు పలకలు క్రిందకి ఉండటంతో వర్షం పడుతున్నప్పుడు నీరు రోడ్డుపైకి ప్రవహిస్తుందని గుర్తించి ఆ స్థలం యజమానికి నోటీసులు జారీ చేసి కల్వర్టు ఎత్తు చేయించా ల్సిందిగా ఆదేశించారు. పైప్ లైన్ వాల్వ్ మరమ్మత్తుల కొరకు తవ్విన గుమ్ముచుట్టు నీరు చేరుతున్నట్లుగా గుర్తించి, ఆ నీటిని తొలగించి సక్రమంగా మైంటైన్ చేయాలని ఆదేశించారు. అపార్ట్మెంట్ వద్ద ఉన్న ఆన్ సైట్ కంపోస్టింగ్ పరిశీలించి వారికి సూచనలు జారీ చేశారు.

షిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం

పాయకరావుపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: పాయకరావుపేట దుర్గాలమ్మ చెట్టు వద్ద ఉన్న షిరిడి సాయిబాబా ఆలయ 26 వ వార్షికోత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.కాకడ హారతి, వివిధ ఫల రసాలు,పంచామృతాలతో అభిషేకం, వివిధ నదుల నుంచి తెచ్చిన జలాలతో కూడిన 108 కళాశాలతో సాయిబాబా ఊరేగింపు, సహస్ర దీప అలంకరణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాయిబాబా భక్తులు సేవకులు అందరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 21వ తేదీ గురు పౌర్ణమి సందర్భంగా మహా అన్న సమారాధన ఉంటుందని కావున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రెగ్యులర్ గిరిజన సంక్షేమ సాధికారత అధికారిని నియమించండి

విజయనగరం కలెక్టరేట్, జూన్ 25, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా గిరిజన సంక్షేమ,సాధికారత అధికారిని నియమించాలని గతంలో అధికారిగా పనిచేసి ఉద్యోగ పదవి విరమణ అయినది తరువాత దగ్గర రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు నియమించలేదని ఇతర సంక్షేమ అధికారికి (ఇంచార్జి) అదనపు బాధ్యతలు ఇచ్చారని ఇటు గిరిజనులు విద్యార్థులు అటు గిరిజన సంక్షేమ అధికారులు సమస్యలు చెప్పుకోవడానికి పరిష్కారానికి అవకాశం ఉంటుందని దీనిపై కలెక్టర్ స్పందించి మాతృ సంస్థ కు చెందిన రెగ్యులర్ గిరిజన సంక్షేమ సాధికారత అధికారి)(డి.ఎస్.టి.డబ్ల్యూ.ఈ. ఓ)లని నియమించాలని నూతన రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ తదితరుల నాయకులు కోరుతున్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించే ఏ చర్యలనైనా
ఉపేక్షించవద్దు నగరపాలక సంస్థ కమిషనర్

విజయనగరం టౌన్, జూన్ 25, మేజర్‌న్యూస్: ప్రజలకు అసౌకర్యం కలిగించే ఏ చర్యలనైనా ఉపేక్షించవద్దని ప్రణాళిక కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు సూచించారు. ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయాల వారీగా ప్రణాళిక విభాగానికి సంబంధించి చేపడుతున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకటన బోర్డుల యొక్క పన్నులు, ఇతరత్రా పన్నులు రాబట్టడంలో ఉదాసీనంగా వ్యవహరించిన కార్యదర్శులు పట్ల అసహనం వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాలలో భవన వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రణాళిక కార్యదర్శులు క్షేత్ర పర్యటనలు చేస్తూ వ్యర్థాల తొలగింపునకు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ స్థలాలకు రక్షణా చర్యలు చేపట్టామని, కొన్నిచోట్ల మరమ్మతులకు గురైనట్లు గమనించామన్నారు. వాటిని కూడా తక్షణమే పరిరక్షించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే శిథిలావస్థకు చేరుకున్న భవనాలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మధుసూదన్ రావు, అమ్మాజీ రావు, సర్వేయర్ సింహాచలం, టి పి ఎస్ ఫిలిప్, ప్రణాళిక కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను
సద్వినియోగం చేసుకోవాలి
: ఎంఎల్ఏ గోండు శంకర్

శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని శాసనసభ్యులు గొండు శంకర్ సూచించారు. నియోజకవర్గ పరిధిలోని గార మండల కేంద్రంలో సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దేశానికి వెన్నెముఖ లాంటి రైతన్న నడ్డి విరిచిందని ఆరోపించారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందక, అష్టకష్టాలు పడి పంట పండించినా గిట్టుబాటు ధర లేక, బిల్లులు చెల్లించకపోవడంతో రైతాంగం గడ్డు పరిస్థితులు ఎదుర్కొందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వరుణుడు కూడా కరుణించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, మేలైన, అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా సిద్ధంగా ఉంచడం జరిగిందని చెప్పారు. సబ్సిడీ విత్తనాలు, ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకుని, అధిక దిగుబడులు సాధించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ విత్తనాలను ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడి జి. రజని, ఏఓ డి. పద్మావతి, ఎంపీడీఓ బి. కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గవరవరం పీ.హెచ్.సిని
డిఎంఅండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ

చోడవరం, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం. ఎస్ .వి .కే బాలాజీ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు పై డాక్టర్ యూ. ఎస్. బి ప్రదీప్ ను ఆరా తీశారు. ల్యాబ్ ,ఫార్మసీ ,ఇమ్మానుయేషన్ , ఓపిలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వైద్య సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్యామలాదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సింహాచలం, సూపర్వైజర్లు రామకృష్ణ, రత్నం, టిబి సూపర్వైజర్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ లత, ఫార్మసిస్ట్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా
విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలి
ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్. చిరంజీవి రావు

తగరపువలస, జూన్ 25, మేజర్‌న్యూస్: స్థానిక ఒకటవ వార్డు జి.వి. యం. సి. ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో భీమునిపట్నం ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ చిరంజీవి రావు పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియజేశారు. రోడ్డుపై నడిచేటప్పుడు, లేదా వాహనాలపై ప్రయాణించేటప్పుడు ఎటువంటి నిబంధనలు పాటించాలో విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు నాటక రూపంలో తెలియజేశారు. హెల్మెట్ ఎలా ధరించాలో, జీబ్రా క్రాసింగ్ ఎలా దాటాలో అలాగే మైనర్ విద్యార్థులు ఎందుకు వాహనం నడపకూడదో తెలియజేశారు. స్పీడ్ బ్రేకర్లు ఎందుకుంటాయి వాటి ఆవశ్యకత గురించి వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా పాటించాలో తెలియజేశారు .విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు సమాజానికి తెలియజేయాలని ఆయన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు మాట్లాడుతూ ట్రాఫిక్ ఎస్ఐ చెప్పినట్లు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వాటిని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో హనుమాన్ దీక్ష విరమణ
ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, జూన్ 25, మేజర్‌న్యూస్: స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్.ఎస్ రాజు భద్రాచలం దేవస్థానంలో హనుమాన్ మండల దీక్షను మంగళవారం విరమించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం, ఎలక్షన్ ఓటింగ్ జరిగిన మరుసటి రోజున హనుమాన్ 41 రోజుల మండల దీక్షను స్వీకరించారు. ఎన్నికల ఫలితాల్లో అఖండ విజయం సాధించి, అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారాన్ని హనుమాన్ దీక్షలోనే చేశారు. దీక్ష పూర్తి కావడంతో భద్రాచలంలో దీక్ష విరమణ చేసి సీత రాములకు సతి సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు.

ఎల్లారమ్మ తల్లికి మొక్కు తీర్చుకున్న
టిడిపి నాయకుడు దొంతల పైడిరాజు

తగరపువలస, జూన్ 25, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఘనవిజయం సాధించాలని తగరపువలస టిడిపి నాయకుడు దొంతల పైడిరాజు ఎల్లారమ్మ తల్లికి మొక్కుతీర్చుకొని టిడిపి నాయకులు భోజనాలు ఏర్పాటు చేశారు. టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మేనల్లుడు విజయబాబు హాజరై విజయోత్సవంలో పాల్గొన్నారు. టిడిపి భీమిలి లో అత్యధిక మెజారిటీ 92 వేలుతో సాధించడంపై ఎల్లారమ్మ తల్లికి నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి తగరపువలస అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, కొప్పల కృష్ణ, జనసేన పరమి భువనేశ్వరి, గరే చంద్రమౌళి, మద్దుల దేవుళ్ళు, చిలక నరసింహారావు, నరవ రామారావు, పిల్లా రాజేష్, కోసూరి రాంబాబు, గిడుతూరి శ్రీనివాసరావు, ఎన్నింటి వెంకటరమణ, ఎన్నింటి సూరిబాబు, దండి వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వలన కలిగే
అనర్థాలపై అవగాహన ర్యాలీ

మెంటాడ, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో స్థానిక సినిమా హాలు వద్ద ఆంధ్ర సబ్ ఇన్స్పెక్టర్ బొడ్డు దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మాదక ద్రవ్యాలు వినియెంగం వలన కలగే అనర్థాలపపై స్తానిక ప్రజలతో ర్వాలి నిర్వహించారు.ప్రజలు ఎవరైన మాదక ద్రవ్యాలు వినియోగంచకూడ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ఆమె అన్నారు మాదక ద్రవ్యాలను ఎవరైనా రవాణా చేస్తున్న మద్యం సేవించిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టామం అనిఅన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య
నిందితుడుని అరెస్టు చేసిన పట్టణ పోలీసులు

నర్సీపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: నర్సీపట్నం లోని ఒక ప్రైవేటు లాడ్జిలో సోమవారం ఒక వివాహిత ఆత్మహత్యకు కారణమైన పెద్ద బొడ్డేపల్లి శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన ఆకుల అజయ్ కుమార్ (37) ను అరెస్టు చేశామని పట్టణ సీఐ కాంతి కుమార్ మంగళవారం వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పట్టణ పోలీసులు సీఐ కాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సుధాకర్ దర్యాప్తు జరిపి 24 గంటల్లో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

అధికారులతో హోం మంత్రి సమీక్ష సమావేశం

పాయకరావుపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పాయకరావుపేట పంచాయతీరాజ్ అతిథి గృహంలో ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మినిస్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజా సంక్షేమానికి, ప్రభుత్వానికి అనుగుణంగా,రాష్ట్రాని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే విధంగా ముందుకు కొనసాగాలని ఆదేశించారు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని పరిష్కారం లేని సమస్య ఉండదని అన్నారు.ఉన్న అధికారులంతా మంచి చదువు,నైపుణ్యం, అనుభవం ఉన్నవారిని కాబట్టి ఏ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తే బాగుంటుందో ప్రణాళిక రూపొందించి తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని మధ్యవర్తులు ఎవరికీ డబ్బులు ఇచ్చి ప్రజలు మోసపోవద్దని అటువంటి సంస్కృతి తెలుగుదేశం పార్టీలో లేదని తెలిపారు.మధ్యవర్తుల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అధికారులు స్పందించి ప్రజలను చైతన్య పరచాలని కోరారు.తన పేరు చెప్పుకొని ఎవరైనా దందాలకు పాల్పడితే పరిణామాలు చాలా

తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.అలాగే పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా లా అండ్ ఆర్డర్ ఇష్యూ రాకుండా చూసుకోవాలని,గంజాయిని సంపూర్ణంగా నిర్మూలించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి
మాల మహానాడు వ్యవస్థాపకులు గోపాల రావు

భీమునిపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక చోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దోచుకున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు డిమాండ్ చేశారు. మంగళవారం భీమిలి జమ్ము చెరువులో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ఎన్నో అరాచకాలు,భూదందాలు జరిగాయనీ అన్నారు. మాజీ సిఎం హయాంలో ఋషికొండ కొండను బోడుగుండులా చేసి అక్కడ ఎన్నో హంగులతో విలాసవంతమైన ప్యాలెస్ ను కట్టారనీ, ఆ ప్యాలెస్ కట్టిన వారిని ఇప్పుడు ఏర్పడిన కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేయాలని కోరారు.అంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సి.ఎం అయి ఆ ప్యాలెస్ లో నివాసం కొరకు ఏర్పరచుకున్నట్లు ఉంది అనీ ఎద్దేవా చేసారు. వైఎస్సార్ ప్రభుత్వం చాలా పథకాలను రద్దు చేసిందనీ, జగనన్న విదేశీ విద్య ను అంబేద్కర్ విదేశీ విద్యగా కూటమి ప్రభుత్వం మార్చడం పట్ల దళితుల ఆత్మ గౌరవం పెరిగిందనీ చెప్పారు. అంతేకాకుండా ఎస్టీ,ఎస్సీ పథకాలను నిర్వీర్యం చేసిందనీ ఆ పథకాలను తిరిగి కూటమి ప్రభుత్వం తీసుకుని రావాలనీ తెలిపారు.అంతేకాకుండా విశాఖ జిల్లాలో కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో పెందుర్తి ముదపాక ఎస్సీ భూములు నుండి భీమిలి మండలం నేర్లవలస భూముల

వరకు అనేక అక్రమాలు జరిగాయనీ, వీటిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. అంతే కాకుండా ఎస్సీ ఎస్టీ,బిసి లకు ఎల్. కె. జి నుంచి పిజి వరకు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబెర్స్మెంట్ ఇవ్వాలని, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పునరుద్ధీకరణ చేయాలని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ కు నిధులను మంజూరు చేసి ఎస్సీలను ఆదుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టి మైనార్టీ విద్యార్థులకు పీజీ విద్య వరకు ఫీజు రియంబర్స్మెంట్ ఉన్నత విద్యకు అవకాశం చేకూర్చాలని చెప్పారు. భవిష్యత్తు లో దళితులపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూటమి ప్రభుత్వం చూడాలనీ అన్నారు. ¬తః కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రమేష్, పొట్నూరు మురళి పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు అవగాహన సదస్సు

ఆనందపురం, జూన్ 25, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో పద్మావతి డయగ్నిస్టిక్స్ సహకారంతో వైద్య విద్య అవగాహన సదస్సు మంగళ వారం పెద్దిపాలెం స్థానిక పారడైజ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది .ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ స్వామి నాయుడు, నర్సింగ్ హెూమ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ పద్మావతి నాయుడు, రాష్ట్ర ఫెడరేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ ఎన్. ఎల్. రావు పాల్గొన్నారు. పద్మావతి నాయుడు మాట్లాడుతూ,

గ్రామీణ ప్రాంతాలలో ఎల్లప్పుడూ మీరే అందుబాటులో ఉంటారు మీ పరిధి దాటకుండా జ్వరాలు తీవ్రతను బట్టి పెద్ద హాస్పటల్ కి పంపండి.మా వరకు మీ ద్వారా వచ్చే పేదలకు అవసరమైన నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించడానికి నిరంతరం అందుబాటులో ఉంటాము ఇక ప్రభుత్వ గుర్తింపు కోసం మీ సంఘం చేస్తున్న పోరాటానికి ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ లా సంఘము నుండి తగిన మద్దతును కూడగట్టడానికి మీకు అనుకూలంగా ప్రభుత్వంతో మాట్లాడడానికి కృషి చేస్తానని అన్నారు. డాక్టర్ ఎన్ ఎల్. రావు మాట్లాడుతూ క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేసి ఆర్ఎంపి కూడా పైది దాటకుండా వైద్యం చేసేందుకు అవసరమైన వైద్య విజ్ఞానాన్ని అందిస్తామని తెలిపారు. రిఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాక అద్యక్షుడు. జంగం జోషి, సంఘ గౌరవ సలహాదారులు మమ్ముల తిరుపతిరావు, జోనల్ కార్యదర్శిని ఎన్. సుగినేశ్వరి. క్యాన్సర్ ఫౌండేషన్ సెక్రెటరీ. కోనా ప్రకాష్, స్థానిక సంఘ నాయకు లు. కే.ఎన్. రావు, సుధాకర్ రెడ్డి, పచ్చిపులుసు కనకారావు, రామకోటేశ్వరరావు, అను, రాలి అప్పారావు,మంగ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి ఎంపీడీఓ కార్యాలయంలో
డయేరియా నిర్మూలనపై అవగాహన సదస్సు

భీమునిపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో డయేరియా నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి ఎమ్.వి. ఎ. శ్రీనివాసరావు హాజరయ్యారు. రానున్న వర్షాకాలంలో డయేరియా వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి డా. శ్రీమతి వి. జానకి, పంచాయతీ విస్తరణ అధికారి జి. అప్పలరాజు, సీడీపీఓ, ఐ సి డి ఎస్ శ్రీమతి శ్రీదేవి, గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ భాస్కర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎ. ఎన్. ఎమ్.లు, ఎమ్ ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

ఉప్పుటేరులో ఫార్మ వ్యర్థ జలాలు
మత్స్యకారులుకు అండగా సిఐటియు

పరవాడ, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలం లో గల ముత్యాలమ్మ పాలెం ఉప్పుటేరులో ఫార్మా వ్యర్థ రసాయనాలు కలవడంతో మత్స్య సంపద భారీగా నష్టం వాటిల్లింది . ఫార్మా పెద్ద జనాల కారణంగా ఉప్పుటేరులో భారీగా చేపలు చనిపోవడంతో ఆందోళన చెందుతున్న మత్స్యకారులకు అండగా సిఐటియు నిలబడుతుందని సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు..భారీ ఎత్తున కాలుష్యం రసానిక జలాలు ఉప్పుటేరులో కలవడంతో చేపలు భారీ ఎత్తున చనిపోయాయి. దీనిపై సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల తరపున సిఐటి నాయకులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సముద్ర జలాలు ఫార్మాపరిశ్రమల స్వాట్స్ కాలుష్యాన్ని గురవుతున్నట్లు ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసినట్లు గని శెట్టి తెలిపారు. కేసు ఒకవైపు నడుస్తున్న స్థానిక ఫార్మా పరిశ్రమలు శుద్దుచేయిని రసాయనిక వ్యర్థ జలాలను విడిచి పెట్టడం వలన మత్స్య సంపద నశించిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, మత్స్య శాఖ, పోలీస్ అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు

ఇద్దరు ఉపాధ్యాయులు,
ఒక హెచ్ఎమ్‌కు షోకాజ్ నోటీసులు జారీ
జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట లక్ష్మమ్మ



అనకాపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: యలమంచిలి మండలంలోని కె పురుషోత్త పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్ వెంకట లక్ష్మమ్మ మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన ఎం. అనురాధ, జై సుదా రాణి అను ఇరువురు ఉపాధ్యాయులకు మెమోలు జారీచేశారు. పాఠశాలలో గల మరమ్మత్తులను సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును త్వరితంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. 9, 10 వ తరగతులను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానములు యందు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పులపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు అపరిశు భ్రంగా ఉండుట గమనించి అచ్చట ప్రధానోపాధ్యాయుల గా పనిచేయుచున్న కే.శ్రీరామమూర్తికు షోకాజ్ నోటీసు జారిచేసామని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

శత కష్టాలుతో పడి లేచి
నిలిచిన పార్టీ వైసిపి పార్టీ
మాజీ మంత్రి అవంతి

బీబీమునిపట్నం, జూన్, 25, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆనందపురం మండలం ముఖ్య నాయకులుతో సమీక్ష సమావేశం నిర్వహించి రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేసే విషయాలు పై మాజీ మంత్రి అవంతి దిశా నిర్దేశం చేయడం జరిగింది. పార్టీ కోసం నాడు నేడు ఎప్పుడూ పని చేయడానికి మేమంతా సిద్ధం అంటున్న వైసిపి శ్రేణులు. అనంతరం అవంతి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలా ప్రతి గ్రామంలో అభివృద్ధి గ్రామ అభివృద్ధమే ధ్యేయంగా ప్రతీ ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ లు యంపిటిసి సభ్యులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పనిచేయడం జరిగిందని, ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులు క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయటం లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేసామని,రోడ్లు, స్ట్రీట్ లైట్లు, మొదలైన అభివృద్ధి కార్యక్రమంలో అవినీతి అనేది లేకుండా చేసామని,ఈ 5ఏళ్ళు సుపరిపాలన లో ప్రతీ వైసిపి శ్రేణులు సహాయ సహకారాలు ఎనలేనివని,మనం అందించిన మంచి ప్రజలు మనసుల్లో ఉన్నాయని,గెలుపు ఓటములు పక్కన పెట్టి మనమంతా రాబోయే రోజుల్లో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆనందపురం మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హోం మినిస్టర్‌ను కలిసిన
సచివాలయం మహిళా పోలీసులు

పాయకరావుపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: హోం మినిస్టర్‌గా ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి విచ్చేసిన వంగలపూడి అనితను ఆమె నివాసంలో పాయకరావుపేట మండలానికి చెందిన సచివాలయం మహిళా పోలీసులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హెూం మినిస్టర్ అనిత కు మహిళా పోలీసులు పుష్పగుచ్చం అందించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు తోట చరిష్మా, ఆదిలక్ష్మి,భవాని, గవ్వా రేవతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పరిదేశమ్మ తల్లి ఒడ్డు పండుగ
అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



దేవరాపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభువాని పాలెం గ్రామంలో మంగళవారం పరదేశమ్మ తల్లి ఒడ్డు పండుగ అత్యంత వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని అమ్మవారి గుడికి వెళ్ళటానికి రహదారి సౌకర్యం లేకపోయినా ఎమ్మెల్యే, పొలాల గట్ల పైనుంచి నడిచి వెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు ఎమ్మెల్యే మొదటి సారి తమ ఊరు వచ్చినందుకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నానాజీ ఆధ్వర్యంలో గ్రామస్తులు బండారు సత్యనారాయణమూర్తికు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. పండుగ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చి టిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, మండల స్థాయి నాయకు లు, పోతల పాత్రునాయుడు, ఆవు గడ్డ కోటిపల్లి నాయుడు, కొమర బాబురావు, గొర్లె దేవుళ్ళు, కిల్లి గోవింద,చల్లా తాతయ్యలు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరంలో నేను బడికి పోతా అవగాహన ర్యాలీ

చోడవరం, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని మేజర్ పంచాయతీ లక్కవరం గ్రామంలో నేను బడికి పోతా అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ సీత బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. 6 నుండి 14 ఏళ్ల వయసు గల ప్రతి ఒకరు బడికి వెళ్లాలని నినాదాలు చేస్తూ తల్లిదండ్రు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివగంగా, సురేష్, ఎం.వి స్వామి, పంచాయతీ సెక్రెటరీ గంగాధర్, చంద్రశేఖర్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో ఉరుమలు, మెరిపులతో
కురిసిన బారీ వర్షం

పద్మనాభం, జూన్ 25, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం ఉరుమలు,మెరుపులతో కూడిన బారీ వర్షం కురిసింది.దీంతో రోడ్లు పంటపొలాలు జలమయమయి చెరువుల్లా మారాయి. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. అయితే మద్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు ఉరుమలు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ప్రజలు భయభ్రాంతులు చెందారు. ఇటువంటి వర్షం కొత్త అమావాస్య నుండి ఎన్నడూ చూడలేదని ప్రజలు చర్చించుకుంటున్నా రు. కొన్ని ప్రాంతాలలో చెట్లు, కటొట్లు నేలకొరిగాయి. అలాగే రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం,పాంద్రంగి గ్రామంలో ఉన్న అల్లూరి సామాజిక భవనం ఆవరణం చెరువులా మారాయి.

ఏనుగులపాలెంలో అక్రమకట్టడాలను అరికట్టాలి

పద్మనాభం, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలో పాంద్రంగి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏనుగులపాలెం గ్రామంలో గత కొంత కాలం నుండి జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని మంగళవారం గ్రామ పెద్దలు కె.మాధవరావు,పి శ్రీనివాస రావు,వై.కొండలరావు, పి.పా పారావు, జగ్గారావు, తదితరులు తహాశీల్దారు ఎన్ వెంకటరావుకి ఫిర్యాదు చేసారు. అయితే ఏనుగులపాలెంలో 317 సర్వే నెంబరులో కొందరికి జగనన్న కాలనీలను ఇచ్చారు. అయితే మరికొందరు వ్యక్తులు ఇదే అదును చూసుకొని ఈ సర్వే నెంబరులో కొంత స్థలాన్ని ఆక్రమించుకొని బారీ శాశ్వత, తాత్కాలిక భవనాలను నిర్మించుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్థలం తుఫానులు వచ్చినపుడు, బారీ వర్షాలు కురిసినపుడు గ్రామ ప్రజలకు, పశువులకు బాగా ఉపయోగపడేదని వారు తహాశీల్దారికి వివరించారు. అధికారులు స్పందించి 317 సర్వేనెంబరులో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని వారు కోరారు.

గుండెపోటుతో మాస్టారు మరణించారు

పలాస/మందస, జూన్ 25, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మండలం మాకన్నపల్లి గ్రామానికి చెందిన బత్తిన ఓంకార్ మాస్టర్ గుండెపోటుతో మంగళవారం ఉదయం విశాఖ ఆస్పత్రిలో మరణించారు ప్రజా సమస్యలపై ప్రజాసంఘాల తరఫున అలుపెరగని పోరాటం చేస్తూ అమరు డైన కామ్రేడ్ ఓంకార్ మాస్టారి ఆత్మకు శాంతి. చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడానికి చింతిస్తున్నా ప్రజాసంఘాలు.

ఈనెల 29న మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం

ఎంపీడీవో పట్నాయక్

కే. కోటపాడు, జూన్ 25, మేజర్‌న్యూస్: ఈనెల 29వ తారీఖు శనివారం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్తు సాధారణ సమావేశం జరుగుతుం దని ఎంపీడీవో పట్నాయక్ ఒక ప్రకటనలో స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల సర్పంచులు, విధిగా హాజరు అవ్వాలని కోరారు. అలాగే అన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరై విజయవం తం చేకూర్చాలని ఎంపీడీవో పట్నాయక్ కోరారు.

పిడుగుపాటుకు పాడైన కంప్యూటర్లు, ఫ్యాన్లు

గరుగుబిల్లి, గొట్టివలస గ్రామాల్లో పిడుగులకు పాడైన ఫ్యాన్లు, ఇన్వర్టర్లు

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గొట్టివలస, గరుగుబిల్లి గ్రామాల్లో సోమవారం సాయంకాలం పిడుగులు కారణంగా ఫ్యాన్లు, ఇన్వర్టర్ల తోపాటు, ప్రభుత్వ కార్యాల యాల్లో కంప్యూటర్లు పాడ య్యాయి. సోమవారం సాయంకాలం వర్షంతో పాటు పిడుగులు కారణంగా మండల పరిష త్తు అభివృద్ధి కార్యాలయం తో పాటు మండల తహసిల్దార్ కార్యాలయంలోని కం ప్యూటర్లు, ఫ్యాన్లు పాడయ్యాయి. ఎంపీడీవో కార్యాలయం తో పాటు తహ సిల్దార్ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లోని కంప్యూటర్లు పాడవడంతో ప్రస్తుతం పనులు చేసేందుకు సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధం గా గొట్టివలస గ్రామంలో పిడుగులు కారణంగా ఫ్యాన్లతోపాటు ఇన్వర్టర్లు పాడయ్యాయని బోను తిరుపతిరావు, బోను శ్రీరామచంద్రమూర్తి (బుజ్జి) తెలిపారు. ఫ్యాన్లు, ఇన్వర్టర్లు పాడవడంతో తీవ్ర నష్టాలు గురయ్యామని పేర్కొన్నారు.

పలు గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

పనులు పరిశీలించిన ఎంపీడీ వో సూర్యనారాయణ, ఈఓపి ఆర్ డి గోపాలరావులు

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు చినగుడబ, వల్లరిగుడబ, ఉద్దవోలు, తదితర గ్రామ పంచా యతీల్లో జరుగుతున్న పారిశుధ్యం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ, మండల ఈ వో పీఆర్ డి ఎల్ గోపాలరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శులు పువ్వల శిరీష, అడ్డూరి లలితకుమారిలు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కాలువల్లో తొలగిం చిన పూడికలను ట్రాక్టర్ల తో గ్రామం చివరకు తరలించడం జరుగు తుందన్నారు. పూడికలు తొలగిం చిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ఫినాయిల్ వేయించనున్నామని పేర్కొన్నారు.

వీధి దీపాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

నగరపాలక సంస్థ కమిషనర్

విజయనగరం టౌన్, జూన్ 25, మేజర్‌న్యూస్: నగరంలో వీధి దీపాల సక్రమ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం ఎం నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఈరోజు ఐడిఎస్ఎంటి కాంప్లెక్స్ కార్యాలయంలో ఉన్న వీధి దీపాల పరికరాల పరిస్థితిని గమనించారు.ప్రజలు, కార్పొరేటర్ల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా తగిన సామాగ్రి సిద్ధంగా ఉందా లేదా అని సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. వీధులలో విద్యుత్ దీపాలు వెలగలేదని ఫిర్యాదులు అందిన వెంటనే ఏర్పాటు అయ్యే విధంగా చూడాలన్నారు. విద్యుత్ దీపాలు మరమ్మత్తులకు గురైనట్లయితే తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజెప్పాలన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎంఎం నాయుడు మాట్లాడుతూ నగరంలో వీధి దీపాలు సమస్యను తక్షణమే పరిశీలించేందుకు చొరవ చూపుతున్నామన్నారు. ప్రజల నుండి గాని, స్థానిక కార్పొరేటర్ నుండి గాని వీధి దీపాలు వెలగలేదని ఫిర్యాదు వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించి ఫిర్యాదుదారులతో సంతకాలను తీసుకునే విధంగా సిబ్బందికి ఆదేశించామన్నారు.

కవర్డు, హైటర్ సమాధుల స్థలం ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులుపెట్టి చర్యలు తీసుకోవాలి

ప్రహరీ గోడ కట్టడానికి అనుమతి మంజూరు చేయాలి : పడాల వీరభద్రరావు

నర్సీపట్నం అర్బన్, జూన్ 25, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రలో సాక్ష్యంగా నిలిచిన బ్రిటిష్ సేనానులు కవర్డు, హైటర్ సమాధుల స్థలం ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులుపెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఆర్డిఓను కోరుతూ మంగళవారం ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర పురావస్తు శాఖకు చెందిన, రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న ఈ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షించవలసిన అవసరం ఉందని, ఈ స్థలాన్ని కొంతమంది ఆక్రమణలు చేసిన, చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని అన్యాక్రాంతం కాకుండా చూడాలని ది 11 మార్చి 2024న ఆర్డిఓ స్పందనలో లేఖను ఇవ్వడం జరిగిందని, దీనిపై ఆర్డిఓ చొరవ తీసుకుని ఆక్రమణలు తొలగింపుకు మున్సిపల్ అధికారులకు ఆదేశాల జారీచేయగా వారు చర్యలు తీసుకొని ఆక్రమణలో ఉన్న వాటిని తొలగించడం జరిగిందని, అందుకు ఆర్డిఓకు పడాల

వీరభద్రరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పుడు మళ్ళా కొంతమంది ఆక్రమించడానికి చూస్తున్నారని, ఆ స్థలంలో ఈ స్థలం మా సంఘానికి చెందినదని కొత్తగా బ్యానర్లు కట్టడం జరిగిందని, అంతేకాకుండా నిర్మాణాలుకూడా చేస్తామని హెచ్చరించారని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకొని చుట్టూ ఐరన్ కంచెను ఏర్పాటుచేసి, స్థలంలో ఈ స్థలం ప్రభుత్వానికి చెందినది...ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు వంటి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని పడాల వీరభద్రరావు సూచించారు. ప్రభుత్వం తరఫున ప్రహరీ గోడ నిర్మాణానికి మా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘానికి అవకాశం ఇచ్చినట్లయితే...మా సంఘం సొంత నిధులతో ప్రహరీ గోడ నిర్మించగలమని చారిత్రాత్మకమైన ఈ స్థలాన్ని పరిరక్షించి, అభివృద్ధి చేయాలని కోరుతూ పడాల వీరభద్రరావు ఆర్డిఓకు ఒక లేఖను అందజేశారు.

హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు

అచ్చుతాపురం, జూన్ 26, మేజర్‌న్యూస్: మండలం దేశ పాతవాని పాలెం గ్రామం లో సోమవారం సాయంత్రం హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది మేనేజర్ కూంద్రపు శేషు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి హెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకి సంవత్సరానికి రెండుసార్లు బోనస్ పంపిణీ చేయడం జరుగుతుంది గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000)లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గోవిందు మొదలైన రైతులు పాల్గొన్నారు

బడికి పోతా కార్యక్రమం విజయవంతం చెయ్యండి

జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు

జి.మాడుగుల, జూన్ 25, మేజర్‌న్యూస్: నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా జి.మాడుగుల మండల కేంద్రంలో మంగళ వారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా అల్లూరి జిల్లా విద్యా శాఖ అధికారి హాజరయ్యారు. నేను బడికి పోతా కార్యక్రమంలో బడి ఈడు వయస్సు కలిగిన పిల్లలందరినీ బడిలో చేర్పించేటటువంటి బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో డ్రాప్ ఔట్ పిల్లలు లేకుండా చూడాలని ,బడి ఈడు కలిగిన పిల్లలందరూ బడిలో ఉండాలి ఎవరు కూడా బడి బయట ఉండకూడదని నేను బడికి పోతా అనే కార్యక్రమం జూన్ 13 నుండి జూలై 12 వరకు ఒక నెల రోజులు పాటు జరుగుతుంది అందరిని బడిలో చేర్పించుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పాఠశాలల్లో సందర్శించడం సందర్శించి మండల పరిషత్ గాంధీనగర్, ప్రభుత్వ పాఠశాల జి మాడుగుల. స్థానిక గురుకుల పాఠశాల గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల జి మాడుగుల, ఎంపీయూ పీ వీ కోడాపల్లి,పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించడం జరిగింది అలాగే మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. ప్రతి రోజు సమయానికి బడికి వెళ్లి నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించాలని,ప్రజల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే విద్యార్థులకిట్ అందరికీ అందిందా లేదా అని విద్యార్థులకు అడిగి తెలుసు కున్నరు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలి పాఠశాల వాతావరణ పరిశుభ్రంగా ఉండాలి మొదలైన అంశాలు ఉపాధ్యాయులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాబూరావు పదాల్ పలు పాఠశాల లా ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

చంద్రబాబు నాయకత్వంలోని రైతుల సంక్షేమం అభివృద్ధి సాధ్యం

: సుంకరి రమణమూర్తి

గుర్ల, జూన్ 25, మేజర్‌న్యూస్: మంగళవారం చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు రైతులకు వరి విత్తనాలను పాలవలస గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి చెందాలన్నా, రైతు సుభిక్షంగా ఉండాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు., గత ఐదు సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వంలో సామాన్య రైతుకు విత్తనాలు కావాలంటే క్యూ లైన్ లలో నిలబడి సమయాన్ని వృధా చేసుకునే వారని, బ్లాక్ మార్కెట్లో కూడా కొనే దౌర్భాగ్య పరిస్థితి ఉండేదనిన్నారుఇప్పుడు ఆ పరిస్థితులకు భిన్నంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తాడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పన తెలుగుదేశం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి పైడి నాయుడు తెదేపా గ్రామ అధ్యక్షులు వల్లూరు బంగారు నాయుడు, నాయకులు గేదెల అప్పలనాయుడు, సుంకరి ఉపేంద్ర, వల్లూరు భాస్కరరావు, వల్లూరు పైడితల్లి, సుంకరి రమణ, ఇజ్జీరోతు బంగారు నాయుడు, కోట లక్ష్మి నాయుడు, సుంకరి శ్రీనివాసరావు, గేదెల సత్యం, రాజారావు, నారాయణరావు, గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామస్థాయిలో సామాజిక తనిఖీలు

-తనిఖీలు చేపడుతున్న సామాజిక తనిఖీ బృందం సభ్యులు
-గ్రామస్థాయిలో తనిఖీలను అనంతరం జులై 9న ప్రజావేదిక
-డి ఆర్ పి లు, గ్రామస్థాయి కార్యకర్తలు, ఆధ్వర్యంలో తనిఖీలు

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామపంచాయతీల్లో గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు చేపడుతున్నారు. ఈమేరకు మంగళవారం మండల పరిధిలోని రావుపల్లి తదితర గ్రామాల్లో డి ఆర్ పి లు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం కార్య కర్తలు తనిఖీలు చేపడుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పింఛన్లపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు చేపట్టడం జరుగుతోంది. ప్రస్తుతము 18వ విడత సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగు తోందని స్టేట్ రిసోర్స్ పర్సన్ బూక దాసు తెలిపారు. గ్రామస్థాయిలో సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభను నిర్వ హించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో 16 కోట్ల 62 లక్షల రూపాయలతో చేపట్టిన పనులతో పాటు గ్రామ సచివాలయాల భవ నాలు తదితర మెటీరియల్ తో చేపట్టిన పనులు రెండు కోట్ల 54 లక్షల రూపాయలు పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లో తనిఖీలను చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల పరిధిలో సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం జులై 9 వ తేదీన మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమమును నిర్వ హించ నున్నామని ఎస్ ఆర్ పి బూక దాసు తెలిపారు.

పారిశుద్ధ్య నిర్మూలనకై ట్రాక్టర్లు పంపిణీ

ఎంపీపీ,జడ్పిటిసి ఈశ్వరి, జానకమ్మ

దుంబ్రిగుడ, జూన్ 25, మేజర్‌న్యూస్: గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పరిశుద్యం నిర్మూలనకై స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తుందని స్థానిక మండలం ఎంపీపీ బీఈశ్వరి, జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ చెప్పారు. ఈ పథకంలో భాగంగా మండలంలోని గసభ, గుంటసీమ, కించుమండ ,పోతంగి పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్లను మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో జయ ఉమా ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథులుగా ఎంపీపీ, జడ్పిటిసి పాల్గొని పంచాయతీ సర్పంచ్ లకు అప్పగించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోవడం వల్ల పలు రకాల వ్యాధులు ప్రబలుతుండడంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద కార్పొరేషన్ పథకంలో భాగంగా పరిశుద్ధాన్ని తొలగించి దంపింగ్ యార్డులకు తరలించడానికి ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. మండల వ్యాప్తంగా 18 పంచాయతీలు ఉండగా ప్రస్తుతం మొదటి విడతలో నాలుగు పంచాయతీలకు ట్రాక్టర్లు మంజూరయ్యాయన్నారు. వీటిని నాలుగు పంచాయతీలే కాకుండా మిగిలిన పంచాయతీల్లో కూడా సర్దుకుని గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనకు పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, గసభ సిపిఎం సర్పంచ్ పి సునీత,కించుమండ సర్పంచ్ హెచ్ బి చెల్లమ్మ, మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, ఎంపిటిసి జమ్మ, ఇన్చార్జి ఈవోపీఆర్డి విజయ్ కుమార్, పశు సంవర్ధక శాఖ జిల్లా డైరెక్టర్ ఎం శ్రీరాములు, వైసిపి నాయకులు బి సింహాచలం, హెచ్ బి బాబూరావు, సర్పంచ్ వెంకటరావు, చిరంజీవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లి బ్యాంకు మేనేజర్‌గా వివి ఆర్ రెడ్డి

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తోటపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ గా వి వి ఆర్ రెడ్డి బాధ్యతలను స్వీకరిం చారు. గరుగుబిల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో మేనేజర్ గా పని చేస్తున్న వి వి ఆర్ రెడ్డిని బదిలీల్లో భాగముగా తోటపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గా ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరిం చారు. ఈసందర్భంగా బ్యాంకు మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వి వి ఆర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు పంట రుణాలను మంజూరు చేయనున్నామని తెలిపారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలను మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా అందజేసిన రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో హ్యాండ్ వాష్ కార్యక్రమం

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గరుగుబిల్లి, పెదగుడబ, రావివలస, ఐ సి డి ఎస్ సెక్టార్ల పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, అరుణ కుమారిల ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ కార్యక్రమమును అంగన్వాడీ వర్కర్లు నిర్వహించారు. ఈసంద ర్భంగా అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మరియు వైద్యసిబ్బందితో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలుచే హ్యాండ్ వాష్ చేయించారు. ఈసందర్భంగా గరుగుబిల్లి సచివాలయం ఏ ఎన్ ఎం బొత్స శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా మన చేతులు పరిశుభ్రంగా ఉంచు కోవాల్సిన అవసరం ఉందని ఈమేరకు హ్యాండ్ వాష్ ను ఒక అలవాటుగా మార్చుకోవాలని కోరారు. చేతులు శుభ్రం చేసుకోక పోతే చేతిపై ఉన్న వ్యాధికారక క్రిములన్నీ మనము తీసుకునే ఆహారము ద్వారా శరీరంలోకి వెళ్తాయని అన్నారు. ఈకార్య క్రమంలో అంగన్వాడీ వర్కర్లు చింతాడ గౌరమ్మ, పల్ల కృష్ణవేణి, రౌతు పద్మ , మూడడ్ల స్వాతి, అంగన్వాడి హెల్పర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

పలాస/మందస, జూన్ 25, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం మందస మేజర్ పంచాయతీ కంచమయమ్మ కాలనీ వాసులు మంగళవారం ఘనంగా శ్రీ అన్నపూర్ణమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధము గా మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయ ని కాలనీ భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీసులు , చల్లని చూపు ఈ ప్రాంత ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు.

కంచుమయ్యమ్మ తల్లి చల్లదనం

పలాస/మందస, జూన్ 25, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస పట్నం కంచమయమ్మ కాలనీలో తల్లి అమ్మవారి చల్లదనం కార్యక్రమం నిర్వహించారు మందస గ్రామంలో వెలిసిన కంచమై తల్లి అమ్మవారి ఆలయానికి కంచమై కాలనీ భక్తులు మంగళవారం కాలనీ నుండి భక్తులు ఘట్టాలతోని భక్తి శ్రద్ధతో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి మేళతాళముతో వేదమంత్రాల మధ్య అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తు తీర్చిదిద్దారు. అమ్మవారి తెల్లదనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

అధికారులుతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

పలాస/మందస, జూన్ 25, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు తో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు నియోజకవర్గం లో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతి ఇంటి ఆదాయం సమకూరాలని వాటి కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కొరారు అవసరమైతే దాతలు ద్వారా ఆర్థిక సహాయం సమకుర్చడం జరుగుతుంది. వారం రోజుల్లో రైతులు కు పూర్తి వివరాలు తెలియాజేసి వారి కూడా వచ్చే సమావేశం ఏర్పాటు చెద్దాం అని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస సమన్వయకర్త వెంకన్న చౌదరి, జెడి శ్రీధర్, అధికారులు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కూరగాయలు పండించే విధానంలో రైతులు మెలకువలు నేర్చుకోవాలి

డాక్టర్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్త అప్పలరాజు

గుర్ల, జూన్ 25, మేజర్‌న్యూస్: విజియానగరం జిల్లా ఆరోగ్య శ్రీ సమన్వయ కర్త మామిడి తోటలో రైతులతో సమావేశం కూరగాయలు పంటల విధానం పండించే విధానం లాభాలు తదితర వాటిపై మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏటీఎం మోడల్ కూరగాయల విధానంపై ఆకృతి నిర్వహించారు. ఇదే సమయంలో ప్రతి గ్రామంలో కూడా వ్యవసాయ కూరగాయల పంటలు పండించే విధంగా చూడాలని పిడిపించారు.జిల్లా అధికారి డీపీఎం ఆనందరావు ఏటీఎం మోడల్ విధానాన్ని వివరించారు ఈ విధానం లో కూరగాయలు పండించడం వలన 365రోజులు నిరంతరంగా కూరగాయలు అందుబాటులో ఉంటాయని తెలిపారు అలాగే నేల కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు నేల కోతకు గురి కాదన్నారు అలాగే రసాయన రహిత కూరగాయలు తినడం వలన ప్రజల.యొక్క ఆరోగ్యం బాగుంటుందని వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో సూర్యకుమారి బుర్లి.శ్రీనివాసరావు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్.రవి ఎల్టు.సంతోషి ఐసీఆర్పి.రాజేశ్వరి రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఏనుగు మృతి

అటవీశాఖ అధికారుల సమక్షంలో మృతి చెందిన ఏనుగుకు పోస్టుమార్టం

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తోటపల్లి కర్రల మిషన్ సమీపంలో ని పామాయిల్ తోటలో మంగళవారం అనారోగ్యంతో ఆడ ఏనుగు మృతి చెందింది. ఈ ఏనుగుకు గత రెండురోజుల నుంచి అజీర్ణ సమస్య ఉండడంతో అటవీ శాఖ సిబ్బంది వైద్యం సహాయ మును అందజే శారు. అయితే అనారోగ్యంతో ఏనుగు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు అటవీ శాఖ సిబ్బంది తెలిపారు. ఈప్రాంతంలో సంచ రిస్తున్న ఏను గుల సమూహంలో ఒక ఏనుగు మృతి చెందడంతో ప్రస్తుతం ఏడు ఏనుగు లు ఉన్నాయి. ఏనుగు మృతి చెందడంతో జిల్లా అటవీశాఖ అధికారి జి ప్రసూ న కుమారి పర్యవేక్షణలో విశాఖపట్నం జూపార్కు వైద్యులు ఫణిందర్, మండ ల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ ల ఆధ్వ ర్యంలో పోస్టు మార్టం అనంతరం ఆప్రాంతంలోనే ఏనుగును ఖననం చేశారు.

కంప్యూటర్, ప్రింటర్లు అందజేత

సంతబొమ్మాలి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలో మరువాడ ఎంపియుపి స్కూల్ కి మరువాడ యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు రూ. 45,000 విలువచేసే కంప్యూటర్ పరికరాలు వితరణగా అందజేశారు. వీటిని విద్యా కమిటీ చైర్మన్ సూరాడ దాసరాజు చేతుల మీదుగా హెచ్ఎం రాజీవ్ కు అందజేశారు. దాసురాజు మాట్లాడుతూ యూత్ పెద్దలు సహకారంతో పాఠశాల అభివృద్ధికి డెల్ సిపియు, వ్యూ సోనిక్ మానిటర్, హెచ్పి ప్రింటర్ అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మరువాడ యూత్ అసోసియేషన్, గ్రామ పెద్దలకు విద్యార్థులు తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

గ్రామాలలో త్రాగునీటి పై నాణ్యత పరీక్షలు చేయాలి

ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్య

బుచ్చయ్యపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నీటి నాణ్యత పరీక్షలు చేయాలని బుచ్చయ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మంగళవారం ఉన్నత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మంచినీటిని పరీక్షించే యంత్రం పై పంచాయతీ కార్యదర్శులకు, ఎమ్.ఎల్. హెచ్. పి లకు, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ తాడి శ్రీ వెంకటాచార్య డయేరియా వ్యాధులు సోకకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి విజయలక్ష్మి, మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు పై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలి

ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలి, జూన్ 25, మేజర్‌న్యూస్: రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో తెలుగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ను ఎంపిడిఓ పి. రవికుమార్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యలయంలో స్థానిక ఎంపీడీవో, ఈ వో ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ జే ఈ సమక్షంలో అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మీటింగ్ జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ డిసీజెస్ పై తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లో మంచినీటి ట్యాంకు లను శుభ్ర పరచడం, కాలువల్లో పూడికలు తీయడం, బ్లీచింగ్ వెద జల్లడం వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి

-చినమేరంగి సీఐ మంగరాజు ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు
-వివరాలు తెలియజేసిన ఎస్సై అమ్మనరావు

గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దలాయివలస గ్రామంలో మంగళవారం వేకువ జామున అనుమానస్పదంగా ఒక వ్యక్తి మృతి చెందారు. ఈమేరకు స్థానిక ఎస్సై వై అమ్మనరావు అందించిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన వై వెంకటరమణ (47) మంగళ వారం తెల్లవారు జామున మృతి చెందారన్నారు. సమీప బంధువుల సమాచారం మేరకు ఘటనా స్థలముకు వెళ్లి వివరాలు సేకరించా మన్నారు. మృతునికి భార్య భవాని, కుమార్తె ధనుశ్రీ ఉన్నా రన్నారు. మృతుడు సోమ వారం తన పొలంలో పురు గుల మందు పిచికారి చేసి ఇంటికి వచ్చాడన్నారు. ఈయనకు మద్యం అలవాటు ఉంది. మృతి చెందిన వ్యక్తిని పరిశీలించగా శరీరమంతా పలుచోట్ల గాయాలతో పాటు రక్తపు మరకలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంకట రమణ మృతి చెందాడని భార్య భవాని చుట్టుపక్కల వారికి ఉదయం తెలియజేయడంతో సమీపంలోని వారు వచ్చి మంచంపై మృతి చెందిన వెంకటరమణను కిందకు దించారు. ఈమేరకు ప్రాథమిక వివరాలను సేకరించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం పార్వతిపురం జిల్లా ఆస్పత్రికి తరలించామని ఎస్సై తెలిపారు. మృతుని వివరాలపై చినమేరంగి సీఐ బి మంగరాజు ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దంతాలు సంరక్షణతోనే మంచి ఆరోగ్యం శ్రీ దివ్య

అనందపురం, జూన్ 25, మేజర్‌న్యూస్: దంతాలను సంరక్షణ గా ఉంచుకుంటేనే మంచి ఆరోగ్యం గా ఉండవచ్చునని శ్రీదివ్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వైద్యురాలు డాక్టర్ కె.శ్రీదివ్య పేర్కొన్నారు అనందపురం మండలం వేములవ లస, బంటుపల్లి వారి కల్లాలలో రోడ్డులో శ్రీదివ్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ లో అధునాతమైన ఆర్వీజి ఎక్స్ రే వంటి సౌకర్యం అందుబాటులో ఉన్నట్లు దంత సమస్య ఉన్నవారు సద్వినిని చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో దంత సమస్యలకు సరైన చికిత్స అందించి , దంత సమస్యలపై అవగాహన కలిగి కల్పిస్తున్నామన్నారు. రెండు పూటలా బ్రష్ చేసుకోవడం వల్ల పళ్ళను శుభ్రంగా ఉంచుకోవచ్చు అన్నారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంతాలను చెకప్ చేసుకోవాలన్నారు. జింక్ ఫుడ్ స్వీట్స్, చాక్లెట్లు తగ్గించాలన్నారు దంతాలు పరిశుభ్రంగా లేకపోతే పుప్పల్లు, చిగుళ్ళ నుండి రక్తం, నోటి దుర్వాసన వంటి వ్యాధులు వస్తాయన్నారు. ఖైని,గుట్కాల ద్వారా క్యాన్సర్ వస్తుందని వీటికి దూరంగా ఉండాలన్నారు తమ క్లినిక్ లో రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ,ఇంప్లాట్స్, ఫిక్స్డ్ దంతాల అమర్చుట, పిప్పిపల్లకు ఫిల్లింగ్ చేయుట, చిగుల్ల సమస్యలకు ప్రత్యేక చికిత్స ఎత్తు ,వంకర పళ్ళకు క్లిప్స్ వేయుట ,పిల్లలకు ప్రత్యేక చికిత్స, స్మైల్ డిజైనింగ్ , పేన్ లెస్ టూత్ ఎక్స్ట్రాక్సన్, పళ్ళు సెట్ అమర్చుట తదితర సేవలను అందించబడుతున్నాయని పేర్కొన్నారు.

పోటీతత్వంతోనే ఎదుగుదల సాధ్యం

: ఐటీడీఏ పీవో అభిషేక్

అరకులోయ, జూన్ 25, మేజర్‌న్యూస్: పోటీతత్వంతోనే ఎదుగుదల సాధ్యపడుతుందని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అభిప్రాయపడ్డారు. అరకు కాలనీ సబ్ పోస్టాఫీసు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన సబ్ డివిజనల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ఉద్యోగులు, గిరిజనులను ఉద్దేశించి ఐటీడీఏ పీవో అభిషేక్ మాట్లాడుతూ ఏ రంగంలోనైన పోటీ తత్వం ఉన్నానాడే ఎదుగుదలకు ఆస్కారం ఏర్పడుతోందన్నారు. రాష్ట్రంలోని ఇతర ఐటీడీఏలతో తాము పోటీపడి పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ లక్ష్యాన్ని చేరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ సమానమేనని, అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. పోస్టల్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న గ్రామ సురక్ష, గ్రామ సంతోష్, గ్రామ సువిధ, గ్రామసుమంగళ్, గ్రామ ప్రియ, చిల్డ్రన్ పాలసీ తదితర గ్రామీణ తపాలా జీవిత భీమా పథకాలు, హాస్టల్ బ్యాంకింగ్ కార్యక్రమాలు, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై ఆదివాసులకు సంపూర్ణంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత వాసులతో పోస్టల్ శాఖ ఉద్యోగులు మాత్రమే ఎక్కువగా సత్సంబంధాలు కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు నేరుగా వెళ్లి పనులు చేయించుకుంటే పోస్టల్ ఉద్యోగులు మాత్రం ప్రజల ఇంటింటికి వెళ్లి సేవలు అందిస్తుండడం హర్షణీయమన్నారు. తంతి తపాల శాఖ మారుమూల గ్రామాల్లో సైతం సేవలను విస్తృతపరిచి రాష్ట్ర, దేశ అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమ బాలబాలికల ఆశ్రమ పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి సుకన్య సమృద్ధి యోజన పై అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పాత్రికేయుల సహకారంతో గ్రామాలలో పొదుపు పథకాలపై అవగాహన కల్పించాలని, గర్భవతులకు మాతృ వందన యోజన బీమా పథకాలపై వివరించాలని పోస్టల్ శాఖ ఉద్యోగులకు ఆయన సూచించారు. ముఖ్యంగా ఆదిమ జాతి గిరిజనులకు హాస్టల్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై చైతన్య పరచాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కూడా పోస్టల్ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 20 మంది పోస్టల్ శాఖ ఉద్యోగులకు అవార్డులు రావడం గర్వకారణమని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ అన్నారు. అనంతరం గత ఏడాది నవంబర్ 15వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించిన గిరిజన ప్రభుత్వ ఉద్యోగి కె. శ్రీనివాసురావు అర్ధాంగి రోహిణికి పది లక్షల రూపాయల చెక్కును ఐటీడీఏ పీవో అందజేశారు. అదేవిధంగా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోస్టల్ శాఖ ఉద్యోగులకు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాడేరు ఐటీడీఏ పీవో కు పోస్టల్ శాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ డి.ఎస్.యు.నాగేశ్వరరెడ్డి, ఐ.పి. పి.బి సీనియర్ మేనేజర్ శ్రీదేవి, అరకు సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర, మెయిల్ ఓవర్ సిస్ ఎం. శ్రీను, స్థానిక ఎంపీడీవో చీపురుపల్లి.వెంకటేష్, ఐ సి డి ఎస్ పి ఓ కె.శారద, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, బొండం పంచాయతీ సర్పంచ్ దురియా.

భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లో.నాగరాజు,పాడిచందు, త్రినాధరావు, నాలుగు మండలాల పోస్టల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తరచూ మరమ్మత్తులు- తాగునీటికి ఇబ్బందులు

సంతబొమ్మాళి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటికి కులాయిలు ద్వారా తాగు నీరు ఏ రోజు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దాదాపు 3కోట్లు వెచ్చించి పంచాయతీ పరిధిలో ని 8 గ్రామాలకు ఇంటింటా కుళాయి లు ఏర్పాటు చేశారు. అయితే అప్పట్లో అధికారులు పర్యవేక్షణ లేక పోవడం తో నాసిరకం పైపు లైన్ లు వేయడం వల్ల నీటి సోర్స్ నుంచి ట్యాంక్ లకు సరఫరా చేస్తున్న పైపు లైన్ లు తరచూ పగిలి పోయి తాగు నీటి కి అంతరాయం జరుగుతుంది. పాడై న పైపు లైన్ లను పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరమ్మత్ లు నిర్వహిస్తున్న గ్రామస్తులు కు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల లక్ష్మి పురం నుంచి వస్తున్న పైపు లైన్ పాడవడం తో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు మరమ్మత్ లు జరిపి నీరందించారు. అది జరిగి వారం రోజులు గడవక ముందే వెంకటాపురం నుంచి ట్యాంక్ కు వస్తున్న పైపు లైన్ పాడైంది. దీనిని మంగళవారం పంచాయతీ సిబ్బంది మరమ్మత్‌లు చేసి పునరుద్ధరణ చేశారు. ఇప్పటి కైన పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ద్రుష్టి సారించి మండల కేంద్రం లో తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీ మండల కన్వీనర్‌కు ఘన సన్మానం

టెక్కలి, జూన్ 25, మేజంన్యూస్ : మంగళవారం రాధవల్లభపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు కార్యకర్తలు మరియు అభిమానులు సమక్షంలో టెక్కలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది.శేషగిరిరావు కి సన్మానం కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు కార్యకర్తలు మరియు అభిమానులు, గ్రామ యువత, మహిళలు, పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ టెక్కలి మండలలో మునుపెన్నడూ లేనివిధంగా టీడీపీ కి మెజారిటీ తెచ్చిపెట్టడంలో కీలక పాత్ర పోషించిన మండల కన్వీనర్ గా బాగాది.శేషగిరి ఎంతో కష్టపడి టీడీపీ శ్రేణులను ఉత్తేజ పరిచి ఒక త్రాటి పైకి తెచ్చి ఎల్లప్పుడూ ప్రజలలోనూ, కార్యకర్తలతో మమేకమై టెక్కలి మండలం 9000 పైచిలుకు మెజారిటీ ఓట్లు రావటంలో బాగది.శేషు పాత్ర వుందని ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు భావించారు అని చెప్పారు.ఈ సన్మాన కార్యక్రమంలో యువ నాయకులు సీపాన.సంజీవ్, పైడి.అమర్నాథ్, అతిథులుగా పాల్గొన్నారు ఈ సభ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జగదీష్ (బుజ్జి), ఫాల్గుణ రావ , ధనుంజయ, అధ్యక్షతన విజయవంతం చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

మెలియాపుట్టి, జూన్ 25, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలకు బానిస కాకుండా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని మెలియాపుట్టి మహిళా పోలీస్ భారతి అన్నారు. ఆమె మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద వేతనదారులకు మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వలన మానసిక ధైర్యం కోల్పోయి కుటుంబాలు నాశనం అవుతాయని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ప్రతి ఒక్కరు ఉండాలని అన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆమెతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, మెట్లు దల్లి సుమ, సుధీర్ వేతనదారులు ఉన్నారు.

పి సత్యనారాయణకి ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం

కురుపాం, జూన్ 25, మేజర్‌న్యూస్: మన్యం జిల్లా ఏళ్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణకి ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందించి అభినందనలు తెలియజేశారు. జనరల్ ఎన్నికల విధుల్లో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బాధ్యతలు నిర్వహణ కారణంగా ఈ అవార్డు అందుకున్నారు.

ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చెయ్యాలి

పోలీసు ఎక్సైజ్ అధికారులకు ఆదేశించిన జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్న లత

కోటబొమ్మాలి, జూన్ 25, మేజర్‌న్యూస్: ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేలా చూడాలని కోటబొమ్మాలి జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్న లత అన్నారు. ఆమె మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీసు ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని కేసులు ఉంటే అన్ని కేసులు కూడా వెంటనే గుర్తించి పార్టీలతో చర్చలు జరిపి అన్ని కేసులు కూడా 29వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజి చేసి విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కుమార్, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి, జలమూరు, నౌపడ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలి

మెలియాపుట్టి, జూన్ 25, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు, వాటర్ ట్యాంకర్ పరిశుభ్రము చేసి క్లోరినేషన్ చేయించాలని ఎంపీడీవో జి భాస్కరరావు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలువలలో పూడికలు తొలగించి బ్లీచింగ్ వేయాలన్నారు. అలాగే గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలన్నారు.. ఆయనతో పాటు సర్పంచ్ తనయుడు ఆర్ .వాసు, ఉపసర్పంచ్ మాడుగుల భానుజీ రావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. అప్పారావు ఉన్నారు.

తాగునీరు, పారిశుధ్యం మెరుగుపరచడం పై చర్యలు చేపట్టండి

ఎంపీడీఓ -ఉమసుందరి

సంతబొమ్మాళి, జూన్ 25 మేజర్‌న్యూస్: రానున్న వర్షాకాలం ద్రుష్టి లో పెట్టుకొని ప్రతి గ్రామం లోను తాగు నీరు సమస్య లేకుండాముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ఉమసుందరి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరం లో, మండల్ లెవల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ముందుగా గ్రామాలలో తాగునీటి వనరులు పరిస్థితి పరిశీలించి అవసరం మేరకు మరమ్మత్ లు చేపించాలాన్నారు. అలాగే బావులు, వాటర్ ట్యాంక్ లలో క్లోరినేషన్ చేపించాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామం లోను పారిశుద్యం మెరుగు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందు కోసం మండలలెవల్ అధికారుల పర్యవేక్షణ లో సచివాలయం సిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టాలని ఎంపీడీఓ సిబ్బంది కి తెలిపారు .ఈ సర్వే మూడురోజులు పాటు నిర్వహించి పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కార్యదర్శులు కు ఎంపీడీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యూఎస్ జేఈ మధు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రేజేరు ఆర్ బి కేలో విత్తనశుద్ధి పై రైతులుకి అవగహన

బాడంగి, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని రేజేరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకువిత్తనశుద్ధి చేసి వరి విత్తనాలు వేసుకోవడం వల్ల వరి పంటలో వచ్చే అగ్గి తెగులు, పాము పొడ, కుళ్ళు తెగుళ్లు నుండి ముందస్తు రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిత్తనశుద్ధి కి అవకాశం లేని నారు తీసే సమయంలో నారు కట్టలు సూడోమోనస్ ద్రావణం లో ముంచి నారు శుద్ధి కూడా చేసుకోవొచ్చు అని ఆయన తెలిపారు సూడోమోనస్ తోనే కాకుండా. ఒక కిలో వరి విత్తనాలకి మూడు గ్రాములు కార్బన్డిజం అనే మందుతో విత్తన శుద్ధి చేసుకుని చేసుకున్నట్టుగా అయితే నారుమడిలో వచ్చే పొడతీగలను మరియు అగ్గి తెగులు నివారణ చేసుకోవచ్చు అని ఆయన రైతులకు తెలిపారు.

27న గురుకులంలో ప్రవేశాలకు రాత పరీక్ష

పూసపాటిరేగ, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పెర్ల గురుకుల విద్యాలయంలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 27న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు కొప్పర్ల గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు బీవీ పూర్ణచందర్రావు ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లను భర్తీ చేయాల్సి ఉన్నందున 26 దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు కాగా 27 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు రాత పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ తో పాటు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేందుకు తీసుకురావాలన్నారు. రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గురుకుల విద్యాలయ ప్రధానాచార్యులు పూర్ణచందర్రావు ఓ ప్రకటనలో కోరారు.

సర్పంచి చేతుల మీదుగా వరు విత్తనాల పంపిణీ

పూసపాటిరేగ, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లవాని తోట పంచాయతీలో రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ పతివాడ వరలక్ష్మి పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాసరావు తో కలిసి మంగళవారం లాంచినంగా ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ప్రభుత్వ అందిస్తున్న రాయితీపై వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రియాంక, పలువురు రైతులు పాల్గొన్నారు.

వంగరలో 130 మందికి కంటి వైద్యపరీక్షలు

వంగర, జూన్ 25, మేజర్‌న్యూస్: వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూలు వద్దను ఉచిత కంటి పరీక్షలు కంటి వై ద్య నిపుణులు చేశారు. మంగళ వారం నాడు నవజీవన్ సేవా సంస్థ తిరుపతి డా" కే శ్రీధర్ ఆచార్య వారి ఆర్థిక సహాయ సహకారం తో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారి చే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ ఎస్ జాక్షన్ 130 మందికి కంటి తనిఖీలు చేశారు. వీరిలో 64 మంది ఐ ఓ యల్ కేటరేక్టు ఆపరేషన్‌కు ఎంపికయ్యారు. ఈమేరకు కంటి పరీక్షలు చేసిన డాక్టర్ కే.శ్రీధర్ ఆచార్య ఈ విషయాన్ని తెలిపారు.ఆపరేషన్ కు ఎంపికైన వారిని ఈరోజేనే విశాఖ శంకర్‌ఫౌండేషన్ హాస్పటల్ బస్సుతో తరలించారు.అచ్చట హాస్పటల్లో కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా వంగర ప్రాదిమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సిరికి జ్యోతి, స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సాదెం. వెంకటరమణ, శంకర్ ఫౌండేషన్ క్యాంపు ఇంచార్జి సిహెచ్ వెంకటరమణ, వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బెవర ఈశ్వర్ రావు స్పందన సభ్యులు బి గణపతి, తూముల యోగేంద్ర, ముంజి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ

రావికమతం, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలో టి. అర్జాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ నోట్ పుస్తకాలు వితరణ గా అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అసోసియేషన్ సమకూర్చిన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను 120 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తలుపులు, సిఆర్పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే గర్భిణీలకు సేవలు అందుతున్నాయి

టాస్క్ ఫోర్స్ ప్రతినిధి డాక్టర్ లూసి

రావికమతం, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలో కొత్తకోట 1 ఆరోగ్య కేంద్రంలో కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ నిర్దేశించిన సేవలు అమలవుతున్నాయని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్స్ బృందం ప్రతినిధి డాక్టర్ లూసీ తెలిపారు. మంగళవారం కొత్తకోట 1ఆరోగ్య కేంద్రంలో టాస్క్ ఫోర్స్ బృందం వివిధ రికార్డుల్లో పరిశీలించారు. అనంతరం ఈ కేంద్రం ద్వారా సేవలు పొందుతున్న గర్భిణీలు, బాలింతలు,కిషోర్ బాలికలు, బడి ఈడు పిల్లల్లో రక్తహీనత పరీక్షలు క్రమం తప్పకుండా చేస్తున్నట్టు గుర్తించారు. వీరిలో కొంతమందికి హిమోగ్లోబిన్ శాతం తనిఖీ చేశారు. మాతా శిశు సురక్ష కార్డులో సూచించిన ప్రకారం గర్భిణీలు బాలింతలు పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేస్తుంది, లేనిది ఆరా తీసారు. ఈ తనిఖీలు అన్నింటిలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని కితబూ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ గృహంలో గౌరీ నాయుడి సాహిత్య ప్రసంగం

లక్కవరపుకోట, జూన్ 25, మేజర్‌న్యూస్: ప్రముఖ అభ్యుదయ కవి, సాహితీవేత్త, నాటక కర్త, గేయ రచయిత, గురజాడ వెంకట అప్పారావు స్వగృహాన్ని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ రచయిత, యువ కవి రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరి నాయడు విజయనగరంలో సందర్శించినట్లు తెలిపారు. గురజాడ అప్పారావు మునిమనవుడు గురజాడ సర్వేశ్వర ప్రసాద్, శ్రీమతిగురజాడ ఇందిరా దేవి ఆహ్వానం మేరకు విజయనగరం వెళ్లడం జరిగింది అని ఈ సందర్భంగా నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో గురజాడ ఇందిర గౌరీనాయుడుని సభకు పరిచయం చేసారని ఆయన తెలిపారు ముందుగా గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాను అని . ఈ కార్యక్రమంలో భాగంగా సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల , విజయనగరం మహారాజా కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడము జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో గురజాడ అప్పారావు సాహిత్య రచనల ప్రత్యేకతను, కన్యాశుల్కం నాటకం ద్వారా సమాజంలో తీసుకువచ్చిన చైతన్యాన్ని విద్యార్థులకు వివరించినట్లు గౌరినాయుడు తెలిపారు. మహిళల జీవన ప్రమాణ స్థాయి మెరుగుపరచడంలో గురజాడ రచనలు ఎంతగానో తోడ్పడ్డాయని గౌరీ నాయుడు తెలిపారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలను ఎంతగానో ప్రభావితం చేసిన గురజాడ అప్పారావు నివసించిన200 ఏళ్ల నాటి గురజాడ ఇంటిని సందర్శించడం ఒక గొప్ప అనుభూతిని కలిగించిందని గౌరీ నాయుడు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు వీణ, డాక్టర్ దీప్తి, కోటేశ్వరరావు, ఇందిర, ప్రసాద్, గురజాడ అభిమానులు తదితరులు గౌరీ నాయుడుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సాహిత్య అభిమానులు, గురజాడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హామీల అమలుకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు

ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, జూన్ 25, మేజర్‌న్యూస్: సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలు పైల్స్ పై తొలి ఐదు సంతకాలు చెయ్యడం జరిగింది అని. ఆ ఐదు సంతకాలను కేబినెట్ ఆమోదించిన సందర్భంగా ఎల్ కోట లోని టీడీపీ కార్యాలయంలో మంగళ వారము ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశములో నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సి ఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ళ తరబడి చూసిన ఎదురు చూపులకు ఫలితం దక్కిన శు భదినం 16,347 పోస్టులతో కూడిన మెగా డీఎస్సీకి ఆమోదం ప్రజా వ్యతిరేక చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.

ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా నెలకు పెన్షన్ 4000/- రూపాయలకు పెంపు

నిరుపేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం నైపుణ్య గణనపై ఐదవ సంతకం చేసి యువత భవితకు బంగారు బాటలు వేసే ప్రయత్నానికి తొలిమెట్టు పడింది అని ఆమె అన్నారు "రాష్ట్రంలో నిరుద్యోగ యువత అధికంగా ఉన్నా గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం వారిని తీవ్ర నిరాశకు గురి చేసిందని. ఈ నేపథ్యంలో తొలి సంతకం మెగా డీఎస్సీపై చెయ్యడం ద్వారా నిరుద్యోలందరికీ చంద్రబాబు ఊరట ఇచ్చారని ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆమె వెల్లడించారు. భూ యజమానుల్లో భయాందోళన కలిగించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కొరకు రెండో సంతకం చేశారని దీని ద్వారా రైతులే కాకుండా వివిధ కేటగిరీలకు చెందిన భూ యజమానులు అందరూ ఆనందపడుతున్నారన్నారు. వృద్ధాప్య వితంతువు దివ్యాంగుల సామాజిక పెన్షన్లను పెంచూతున్నట్లు ప్రకటిస్తూ ఆ దస్త్రంపై చంద్రబాబు మూడో సంతకం చేశారని దాని పట్ల చంద్రబాబు నాయుడుని అవ్వాతాతలు ఇంటికి పెద్దకొడుకులా చూస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లను టీడీపీ ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసింది వైసీపీ ప్రభుత్వం 2019లో ఎత్తి వేసింది తిరిగి పునః ప్రారంభిస్తూ నాలుగో సంతకం చేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలంటే వారు ఎమి చదువుకున్నారో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారు ఎంత మంది ఉన్నారో వివరాలు సేకరించి అందుకనుగుణంగా అడుగులు వేయాలన్న తలంపుతో చంద్రబాబు ఐదో సంతకాన్ని స్కిల్ గణాంక పైల్ పై పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూరు వెంకటరత్నాజీ, విశాఖ పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, విశాఖ పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి విర్రోతు శివాజీ, గొంప దుర్గా ఉమేష్, కొట్టాన విజయ్ కుమార్, యేడువాక గణేష్,గొంప చిన్నా బాబు, గొంప పోతునాయుడు, కోళ్ల రాము నాయుడు, ఎర్నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుమారు 248 పశువులకు ఉచిత గొంతు వాపు వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, జూన్ 25, మేజర్‌న్యూస్: కోటబొమ్మాళి మండలం పట్టుపురం గ్రామంలో మరియు పాకివలస, పొన్నానపేట , మెండపేట గ్రామాలనందు సుమారు 248 పశువులకు కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డా.ఎం.లోకనాధము ఆధ్వర్యంలో టీకాలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి, తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని, సరైన కాలంలో సక్రమంగా వేయించుకొని, వ్యాధులు రాకుండా నివారించుకుంటారని కోరారు. అలాగే ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా 6 మాసాలు వయసు పైబడిన దూడలు, పెద్ద వయస్సులైన అన్ని పశువులు ఈ వ్యాధి బారిన పడుతుంటాయి. 80-90% మరణాల రేటు ఉంటుంది. మేత ఆపడం, లేవలేకపోవడం, 104-106 డిగ్రీల జ్వరం, గొంతు వాపు, దవడలు,గంగడోలు వాపు, ముక్కు నుండి స్రావాలు కారటం,నోటి నుండి చొంగ కారటం, అపుడపుడు పారడం, ఊపిరి తీసుకోవటానికి ఇబ్బంది పడి 3-5 రోజుల్లో చనిపోతుంటాయి. కావున టీకాలు వేసుకోవాలి పశు వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కురుడు పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్, తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం . ప్రజ్ఞ చైతన్య, వి.ఎ. ముకుందరావు, బాలమ్మ, నారాయణరావు గోపాలమిత్ర అప్పలనాయుడు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

వరుణుని కరుణ కోసం రైతులు ఎదురు చూపులు

వంగర, జూన్ 25, మేజర్‌న్యూస్: వర్షాభావ పరిస్థితులకు తోడుగా నిప్పుల కొలిమి వలే బానుడు మంటలు రేపుతున్న ప్రభావంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాని కి అంతటా దుక్కి దున్ని నారుమడులు సిద్ధం చేశారు. నారుమడులు సిద్ధం చేసి నప్పటకీ, నీరు లేక నారు పోయలేక పోతూ,రైతులు తీవ్ర ఆందోళన మద్య కొట్టు మిట్టాడుతున్నారు. చుట్టూ కాల్వలున్నప్పటకీ సాగు నీరు జూలై 10 దాటితే తప్ప విడుదల చేయరన్నది సంబంధిత అధికారులు తెలియ జేస్తున్న విషయం విధితమే. వర్షాబావ పరిస్థితులు వల్ల ఇటు తోటపల్లి కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగు నీరు విడచిపెట్టనున్న నాగావళినది, అటు, మడ్డువలస,ెఎదంక్లాం కాల్వలకు నీరందించనున్నటు వంటి సువర్ణముఖీ నది, మడ్డువలస ప్రాజెక్టుకు నీరందివ్వనున్న వేఘావతి నదుల్లో నామమాత్రాంగా నీరు వచ్చి డ్యాంలో కి చేరుతుండటంతో నీరు అనుకున్నంత లేక సకాలంలో ఆయకట్టు పంట పొలాలకు నీరు అందిస్తారా నన్న అనుమానాలు సాగు రైతుల్లో వ్యక్తం కాక తప్పటం లేదు.నాగావళి నది ద్వారా,అటు బ్యారేజ్ ద్వారా 40 వేల ఎకరాలకు, ఇటు ప్రాజెక్టు నుండి 1.20 లక్షల ఎకరాల పంటపొలాలకు, మొత్తం మీద 1.60.లక్షల ఎకరాల కు సాగు నీరు అందించవలసి ఉంటుంది. అదేవిదంగా మడ్డు వలస.ప్రాజెక్టు నుంచి 36 వేల ఎకరాల పైచిలుకు సాగు పొలాలకు నీరు అందించవలసి ఉంది. అంతే కాకుండా ఈ ప్రాజెక్టు కు నీరు చేరవేయనున్నజిటువంటి సువర్ణ ముఖీ నది నుండే, పెదంక్లాం కాల్వలకు సుమారుగా 3 వేల ఎకరాల పై చిలుక ఎకరాల సాగు భూమి కి నీరందించవలసి ఉంది. ఇంత సాగు భూములకు నీరందించే నదులు మీద ను ఎక్కడా సరియైన వర్షాలు కురవక పోవటం, ఇక్కడ భారీగా ఎండలు నిప్పులు కొలిమిలా కాస్తుండటంతో ఈ ఖరీఫ్ సీజన్ కు సరిపడే నీరందించటం సాధ్యపడుతుందా అన్నఆందోళన మద్య రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. అదేవిధంగా భరించలేని మండిపోతున్న ఎండలకు ఉక్క పోత తోడు కావటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. చిల్లర పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఈ భానుడి భగ, భగలు,పూర్తిగా గాలి లేకపోవటం తో జనాలు ఉక్కపోత,చమటలకు అల్లాడిపోతున్నారు. చ మటలు వల్ల పూర్తిగా నీరసించి పొయి ఇబ్బందులు పడుతున్నారు.గత మూడు రోజులు మేఘావృతమై ఉండి, హఠాత్తుగా ఆదివారం ఉదయం నుంచి మండే ఎండలకు ఇళ్లలో మంటలు,బయటకు వస్తే ఉక్కపోత చమటలకు ప్రజలు గ్రామాల్లో ప్రజలు అల్లాడి పోతున్నారు. చెట్లుకిందకు వెళ్లినా గాలి,చల్లదనం లేక ప్రజలు ఈ ఏడాది తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పటం లేదు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదుకావటం బహుశ గతంలో ఎన్నడూ లేనంతగా ఉన్నాయని వృద్ధులు అందోళనతో చెప్పారు.

లింగ అసమానతలు లేని సమాజం లక్ష్యం

రావికమతం, జూన్ 25, మేజర్‌న్యూస్: లింగ అసమానతలు లేని సమాజ స్థాపనకు ద్వాక్రా మహిళలు కృషి చేయాలని వెలుగు ఏపీఎం లక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ద్వాక్రా మహిళలకు లింగ వివక్షత పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన లక్ష్మీ మాట్లాడుతూ బడి, ఇంటిలో మాటల ద్వార ఆడపిల్లలను చులకనగా చూస్తున్నారన్నారు. ఈ వివక్షతే ఆడపిల్లలుకు గుదిబండగ మారిందన్నారు. ఇకపై బహిరంగ ప్రదేశాలలో పాఠశాలలో, ఇంటిలో ను శరీర ఆకృతి వేరైనప్పటికీ మేధోపరంగా బాల బాలికలు సమానమేనన్న భావన బలంగా ప్రచారం చేయాలని సూచించారు. మాటల ద్వారా, చేతల ద్వారా ఆడ మగ,పిల్లలను వేర్వేరుగా చూడకూడదని హితవు పలికారు. ముఖ్యంగా విద్యార్థి దశలో లింగ వివక్షత తలెత్తకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మంగ, బీడీ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

పలకరించిన తొలకరి జల్లు పులకరించిన ప్రజలు రైతన్నలు

లక్కవరపుకోట, జూన్ 25, మేజర్‌న్యూస్: రైతన్నలకు ఎంతో ఉపయోగ పడే తొలకరి జల్లు ఎల్ కోట మండలం లో కురియడం తో రైతన్నలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఖరీఫ్ పంటలు వేసేందుకు అనువైన కాలం లో సరిపడా వానలు సక్రమంగా కురిస్తే రైతుకు అనుకున్న సమయం లో పంట చేతికి వస్తుంది గత కొన్ని రోజులుగా అప్పుడప్పుడు వర్షం కురుస్తుండడం తో విత్తనాలు మొలకెత్తేందుకు ఈ వర్షం ఎంతో ఉపయోగకరం అధిక వర్షం కురిస్తే విత్తనాలు నీటిలో తేలిపోతాయి ఏది ఏమైనా ఈ ఏడాది వేసవి వేడి 50ళీ దాటి పోవడం తో ప్రజలు వేసవి తాపాన్ని తట్టుకోలేక చాలా ఇబ్బంది పడ్డారు ఇప్పటికి ఉక్కపోతతో సతమతమౌతున్నారు ఈ తరుణం లో మంగళ వారం ఓ మోస్తరు వర్షం ఎల్ కోటలో కురిసింది .దీనితో పిల్ల పెద్ద కొంత ఊరట చెందారు అయితే పగటి ఉస్నో గ్రతలు ప్రజల్ని కొంత చిరాకుకు గురి చేస్తున్నాయి .వాతావరణాన్ని మనము కాపాడు కునే ప్రయత్నం చేయక పోతే బసవిష్యత్తులో మరింత వేడి ని ఉక్క పోతను అను భవించక తప్పదు.

గోల్డ్ స్టార్ జుంక్షన్ పాల్ మెమోరీయల్

చర్చి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం

లక్కవరపుకోట, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలం లోని గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద గల పాల్ మెమోరియల్ చర్చి పాస్టర్ ధర్మవరపు డానియెల్ పర్యవేక్షణ లో శంకర్ ఫౌన్ డెసన్ కంటి ఆసుపత్రి వైద్యుల అధ్వర్యం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం బుధవారం నిర్వహిస్తున్నట్లు చర్చి పాస్టర్ తెలిపారు ఈ శిబిరం లో ప్రహలందరూ పాల్గిని కంటి పరిరక్షలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు ఉదయం 8 గంటల నుంచి మస్యహ్నం 2 గంటల వరకు శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడము జరుగుతుందన్నారు.

పాచిపెంట ఎస్ ఐ పి నారాయణ రావుకి ఉత్తమ సేవా అవార్డు

పాచిపెంట, జూన్ 25, మేజర్‌న్యూస్: మండలంలో ఎన్నికల విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు పాచిపెంట ఎస్ ఐ పి నారాయణ రావుకు పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఉత్తమ సేవా అవార్డును అందజేయడం జరిగింది. ఎన్నికల కోడ్ వెలువడిన అప్పటినుండి ఎన్నికలు ఓట్లు లెక్కింపు పూర్తయినంతవరకు మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించినందుకు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా ఎస్పీ నుండి ప్రశంస పత్రమును అందుకోవడం జరిగిందని ఎస్ ఐ పి నారాయణ రావు తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాకుండా మండలంలో శాంతి భద్రతలను కాపాడటంలో తమ వంతు కృషి చేశారు. పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రమును అందుకోవడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. ఉత్తమ ఎస్ ఐ ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మండలంలో పలువురు అభినందనలు తెలియజేశారు.

కింజంగిలో మంచినీటి బోర్లకు మరమ్మతులు

వంగర, జూన్ 25, మేజర్‌న్యూస్: వంగర మండలంలోని కింజంగి గ్రామంలో మంగళవారం మంచినీటి బోర్లకు మరమ్మతులు చేశారు. బోర్ మెకానిక్ కృపారావు పాడైన బోర్లకు మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బొంతు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా నివారణపై అవగాహన

మాకవరపాలెం, జూన్ 25, మేజర్‌న్యూస్: డయేరియా నివారణే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య సూచించారు. మంగళవారం డయేరియా నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆ లక్షణాలు ఉన్న వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు.